

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 30 ఆగష్టు 2025 పేజీలు 8


## వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ కనెక్షన్ కొరకు రైతులు డి.డి మాత్రమే కట్టాలి

- విద్యుత్ స్తంభాలు, వైర్లు మోయాల్సిన అవసరం లేదు
- రైతు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు విద్యుత్ అధికారుల చుట్టూ లేదా కాంట్రాక్టర్ చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- డి.డి.కట్టిన 60 రోజుల్లో వ్యవసాయ బోరు కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారుల పై ఉంది
- రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులు తమ బోరు బావులకు విద్యుత్ కనెక్షన్ తీసుకోడానికి విద్యుత్ శాఖకు నిబంధనల ప్రకారం డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే చాలని, విద్యుత్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శు క్రవారం మంత్రి వనపర్తి జిల్లా పానగల్ మండలం, చిన్నంబావి మండలాల్లో పర్యటించి పలుఅభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనలు, ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. పానగల్ మండలం దావాజిపల్లి గ్రామంలో రూ.196.83 లక్షల వ్యయంతో నిర్మించనున్న 33/11 కే.విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంఖుస్థాపన చేశారు. అదే గ్రామంలో బుచ్చమ్మ అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల ఇంటికి భూమి పూజ చేశారు. చిన్నంబావి మండలములో అయ్యవారి పల్లి గ్రామ పరిధిలో ఒక 33/11 కెవిసబ్ స్టేషన్‌ను శంఖుస్థాపన చేశారు. చిన్నంబావి మండలం పెద్ద దగడ గ్రామంలో శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ ప్రాంగణంలో రూ. ఒక కోటి వ్యయంతో దేవాలయ నిర్మాణం, పర్యాటక శాఖ నిధులు రూ.3.00 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మల్టీలెవల్ కల్చరల్ ఆడిటోరియం పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ సైతం చేశారు. అయ్యవారి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 23 మంది మహిళా లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం అందజేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వ్యవసాయ బోరు బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్, సరిపడ విద్యుత్ స్తంభాలు, కాసారాలు, ఇతర సామాగ్రిని కార్యాక్టర్లకు ఇచ్చి పనిచేసినందుకు డబ్బులు కూడా మంజూరు

మిగతా 2లో

## రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను సరఫరా చేయాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా పంపిణీ చేయాలని జిల్లాకలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఫెర్టిలైజర్ డీలర్స్,వ్యవసాయ శాఖ ఏ.డి.లు, మండల వ్యవసాయ అధికారుల తో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు యూరియా అందించడంలో ఎక్కడ ఎలాంటి అవకతవకలు జరగడానికి వీల్లేదని, గుళికలు, ఇతర మందులు, వస్తువులు గాని కొంటేనే యూరియాను అమ్ముతామని ఒకదానికి ఒకటి లింకు చేయరాదని హెచ్చరించారు గోడౌన్ లో యూరియా పక్కకు తీసి పెట్టి చిన్న రైతులకు లేదని చెప్పడం లాంటివి చేయరాదని, రెగ్యులర్ గా పెద్ద మొత్తంలో కొనే రైతుల కొరకు చిన్న రైతులకు యూరియాను ఆపకూడదని, సూచించారు ఎం.ఆర్.పి. ధరలకే యూరియాను అమ్మాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎం.ఆర్.పి. ధరల కంటే అధిక రేటు కు, బ్లాక్ మార్కెట్లో అమ్మితే డీలర్ ల లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని. ఎక్కడ ఏ రైతుకు ముఖ్యంగా చిన్నకారు రైతుకు ఎటువంటి సమస్యలు రానివ్వకుండా చూడాలని అన్నారు. నానో యూరియా పై రైతులకు అవగాహన కల్పించాలని డీలర్స్ కు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్, డీలర్స్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా కోటతో అత్యున్నత స్థాయికి చేరుకోవాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** క్రీడా కోటను ఉపయోగించుకొని జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకో వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం నిర్వహించా రు.ఎనిమిదవ తరగతి చదు వుతున్న విద్యార్థి రాఘవేంద్ర ఖో- ఖో క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికై ఝూర?ండ్ రాష్ట్రంలో ఆడారు. ప్రస్తుతం తెలంగాణ గురుకుల పాఠ శాల దామరగిద్దలో తొమ్మిదవ తరగతి చదువుచున్నాడు.ఈ సందర్భంగా ఆమె శాలువ , మెమెంటోతో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసమే కాకుండా జీవితంలో స్థిరపడటానికి అవకాశాలు ఉన్నాయ న్నారు.చదువుతో పాటు క్రీడ లలో క్రీడలలో రాణించాలన్నా రు.క్రీడలలో రాణించి క్రీడా కోటలో ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలను పొందాలని సూచించారు. క్రీడల వల్ల ఆరోగ్యాన్ని కాపా డుకోవడానికి చాలా అవకాశా లున్నాయన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీడీ గణేష్, పీఈటీ హేమలత, కోచ్ చక్రవర్తి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటేష్, పి డి లు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిరైతుకు సమానంగా యూరియా అందేలా అధికారుల చర్యలు

- యూరియాను ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు రైతులకు చేరేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు పేర్కొన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బిజినపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్, తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, సింగిల్ విండో సీఈఓ లు, వ్యవసాయ ఎరువుల విక్రయ డీలర్లు లతో నియోజకవర్గంలో యూరియా సరఫరా పై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రైతులందరికీ యూరియా పంపిణీ సరఫరాను ప్రతి ఒక్కరికి అందేలా అన్ని మండలాల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్లు రైతులకు యూరియా తోపాటు అదనంగా ఇతర క్రిమిసంహారక మందులను అందజేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిరైతు వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా యూరియా ను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదేతరహా లో క్షేత్రస్థాయిలో అధికారులు డీలర్లు తప్పనిసరిగా స్టాక్ అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాల ని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంపరిధిలో ఎక్కడ యూరియాను బ్లాకుల్లో అమ్మకుండా, ఎక్కడైనా బ్లాక్లో అమ్ముతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాకు చేస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అదే స్థాయిలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎరువుల డీలర్లు రైతులకు అవసరమైన మేరకు యూరియా నందించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు, యూరియా తోపాటు ఇతర ఎరువులను రైతులకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాగర్‌కర్నూల్

మిగతా 2లో

## పోలీసు పెట్రోల్ బంక్, నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ : రావుల గిరిధర్



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజు వనపర్తి మండలం రాజపేట గ్రామ శివారులో గాయత్రి పాలిటెక్నిక్ కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న పోలీస్ పెట్రోల్ బంక్ నిర్మాణం పనులను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ పరిశీలించారు. నిర్మాణం పనుల్లో రాజీపడొద్దని నాణ్యతగా ఉండాలని సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. వినియోగదారుల అభీష్టం మేరకు నాణ్యతతో కూడిన ఇంధనం సరఫరా జరుగుతుందని ఇందుకు సంబంధించిన పోలీసుశాఖ పర్యవేక్షణ నిరంతరం ఉంటుందని ఎస్పీ అన్నారు. నిర్మాణం పనులు త్వరితగతిన పూర్తిచేసి పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి,రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, సైట్ ఇంజనీర్. నరేష్, ఏఆర్ఎస్సై, నాగరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం



**మక్తల్ మేజర్న్యూస్:** తెలంగాణరాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ సైక్లింగ్ అసోసియేషన్ ఆదేశాల మేరకు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆగస్టు 29 హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ జయంతి, జాతీయ క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో 200 మంది బాలబాలికలు సైకిళ్లతో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్, యస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, క్రీడల జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిల్ పోటీలలో బంగారు పతకం సాధించిన అనూషను, బి.గోపాలమును కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, కోళ్ల వెంకటేష్, గణేష్ కుమార్ ఘనంగా సన్మానించారు. పిడి పిఈటిలను జాతీయస్థాయి 20 మంది క్రీడాకారు లను బి.గోపాలం శాలువా, మెడల్ అందజేసి ఘనంగా సన్మానించారు. రహీం పటేల్, బోయ వెంకటేష్, శ్యామ్, డి. రాము, రామలింగం, శ్రీనివాసులు, ఆంజనేయులు, పిడి,పిఈటిలు విష్ణువర్ధన్ రెడ్డి బీ.రూప ,మీనా కుమారి, శ్రీవాణి, బి. పుష్ప, స్వరూప, సౌవ్య, అబ్రేష్, మంజుల, రేణుక, నవీన్, అనూష, అంకిత, మల్లేశ్వరి ,గాయత్రి, సంగీత 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు అండగా ఉంటా మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం పల్లె గడ్డ గ్రామంలో శుక్రవారం రోజున నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి మాట్లాడుతూ గ్రామంలో దేవాలయ భూమిలో ఇల్లు నిర్మించుకున్న వారికి దేవాలయ శాఖ నోటీసులు అందించిన వారికి గ్రామస్తులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ గ్రామ ప్రజలు దేవాలయ భూమిలో వంద సంవత్సరాల క్రితమే ఇండ్లు నిర్మించుకున్నారు ప్రభుత్వానికి కరెంటు బిల్లు గ్రామపంచాయతీ టాక్సు కడుతున్న గ్రామానికి ఎలా నోటీసులు జారీ చేశారని ప్రశ్నించారు. 2018 సంవత్సరంలో 11 మందికి కోర్టు నోటీసు జారీ చేయగా అప్పటి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో మాట్లాడిన పల్లె గడ్డ ఇండ్లు నిర్మించుకున్న భూమిని గ్రామ కంఠం భూమిగా మార్చాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించమన్నారు. గ్రామస్తులు అధైర్య పడద్దని అండగా నేను ఉంటానని హామీ ఇచ్చారు కోర్టు నుంచి నోటీసులు వస్తే నా సొంత ఖర్చులతో న్యాయవాదిని ఏర్పాటు చేసి పల్లె గడ్డ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్. లంబడి తిరుపతయ్య.రాజా వర్ధన్ రెడ్డి. సంపత్ కుమార్. పోలెమోని శ్రీనివాసులు. మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేట జిల్లా ఆసుపత్రి అప్పంపల్లి దగ్గర శుక్రవారం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి 2 కోట్ల 50 లక్షల విలువైన సిటి స్కాన్ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇట్టి సేవలు జిల్లా ప్రజలకు ఎంతగానో ఉపయోగం అన్నారు కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్ డెంట్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం

### - భూ నిర్వాసిత నేతల అక్రమ అరెస్టులు హేయం : నేతల విమర్శలు



**ఊట్కూర్ మేజర్ న్యూస్:** నారాయణ పేట%-%కోడంగల్ ఎత్తిపోతల పథకం ప్రభావిత ప్రాంతాల్లో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వంఅణచివేత చర్యల కు దిగిందని నేతలు తీవ్రంగా విమర్శించారు. గత 44 రోజులకు పైగా ఆందోళనలు కొనసాగిస్తున్న భూనిర్వాసితులపై శుక్రవారం తెల్లవారుజా మున పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడినట్లు భూ నిర్వాసితుల సంఘం ముఖ్య సలహాదారు గోపాల్ రెడ్డి, నాయకులు దొబ్బిలి హనుమంతు, అరవింద్ కుమార్, జి.లక్ష్మారెడ్డి, యం భరత్ అన్నారు. మండలకేంద్రంలో తహసిల్దార్ చింతరవికి అరెస్టయిన నేతలను వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. వారు ఆర్డీఓ రామచంద్రనాయక్ వాహనాన్ని అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ముందుకు రాకుండా అణచివేత వైఖరిని అవలంబిస్తోందని, ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే అది మరింత ఉవ్వెత్తున లేస్తుందని హెచ్చరించారు. ప్రాజెక్టు కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు తక్షణమే న్యాయమైన పరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టయిన నేతలను మధ్యాహ్నం రెండు గంటలకు విడుదల చేసినట్లు భూ నిర్వాసితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్, అనిల్, రైతులు పాల్గొన్నారు.

## ఉప్పునుంతలలో బోధనాభ్యాసన సామాగ్రి మేళా విద్యా నాణ్యత పెంపే లక్ష్యం

### - తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుంది ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి మేళా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా నాణ్యతను పెంచి, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశమని అన్నారు. వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సహించడం, విద్యా విషయాలపై విద్యార్థుల్లో ఆసక్తి కలిగించడం ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. మేళాలో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారు చేసిన వివిధ రకాల బోధనా పరికరాలను ప్రదర్శించారు. ఇవి విద్యార్థుల అభ్యాసన ప్రక్రియను మెరుగుపరచడంతో పాటు వారికి చదువుపై ఆసక్తి కలిగించేలా ఉపయో గపడతాయని నిర్వాహకులు వివరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్ మామిళ్ళపల్లి దేవస్థానం చైర్మన్ వేముల నరసింహారావు,ఎంఈఓ చంద్రశేఖర్,మండల కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, హెచ్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్లో ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** చదువుతో పాటు క్రీడల్లో రాణించి దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 1మరియు 2 ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ చైర్మన్ జి.వీరన్న తెలిపారు. మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. క్రీడలలో అత్యుత్తమ ఆటగాడిగా రాణించిమ మేజర్ ధ్యాన్ చంద్ కేల్ రత్న అవార్డు పేరు మీద అవార్డు ఇస్తున్నారని,భారతీయ హాకీ గొప్ప ఆటగాడిగా గుర్తించి జాతీయ క్రీడా దినోత్సవం ప్రభుత్వం ప్రకటించిందన్నారు. కావున విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి వారిని ఆదర్శంగా తీసుకుని దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంసి బండ్ల దేవేందర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1మరియు2 ప్రోగ్రాం ఆఫీసర్స్ బోరవెల్లి పవన్ కుమార్, వీరేశం అధ్యాపక బృందం కలీముల్లా, సుతారి గోపి, బాలకృష్ణ,జి.శేఖర్, వెంకటేష్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1మరియు 2వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బోరు బావులకు విద్యుత్ కనెక్షన్ కొరకు రైతులు డి.డి మాత్రమే కట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయడం జరుగుతుందని కానీ క్షేత్ర స్థాయిలో చూస్తే రైతు స్తంభాలు, వైర్లు, ఇతర పనిముట్లు కొని స్తంబాలు సైతం మోస్తున్నాడని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యుత్ కాంట్రాక్టర్లకు పని తక్కువ లాభం ఎక్కువ ఆర్జిస్తున్నారని అందుకే కాంట్రాక్టు కొరకు పోటీ పెరిగిపోతున్నారు. ఇక నుండి ఇలా జరగడానికి వీలు లేదని, రైతు డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే నిర్ణిత గడువు 60 రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ బిగించి కనెక్షన్ ఇచ్చే బాధ్యత విద్యుత్ శాఖదే అని కరాఖండిగా తేల్చిచెప్పారు.ఇప్పుడు శంకుస్థాపనలు చేస్తున్న 33/11 కెవి సబ్ స్టేషన్ లు సకాలంలో పూర్తి చేసి రైతులకు ట్రాన్స్ఫార్మర్లు బిగించి విద్యుత్ కనెక్షన్లు చేయాలని విద్యుత్శాఖ ఎస్.ఈను ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లుపై రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గకుండా అర్హులైన లబ్దిదారులకు మాత్రమే మంజూరు చేయాలని, అర్హతలేని వారికి మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు బిల్లుల కొరకు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని అన్నారు. ఇల్లు కట్టుకోలేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల నుండి బ్యాంకు రుణం ఇప్పించి బిల్లు పాస్ అయ్యాక తిరిగి కట్టించే విధంగా చూస్తామని తెలిపారు. దావాజిపల్లి నుండి పుల్జర్ చర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 37 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలియజేశారు. వర్షాలకుఎక్కడైనా కాలు వలు, కుంటలు తెగినట్లయితే మరమ్మతు కొరకు నివేదిక ఇవ్వాలని సూచించారు. పంచాయతీ సెక్రెటరీలతో సమీక్ష నిర్వహించి జిల్లాలో ఎక్కడె క్కడ కుంటలు, కాలువలు తెగిపోయావో నివేదిక తెప్పించుకోవాలని అదేవిధంగా ఇరిగేషన్ అధికారులతో సైతం నివేదిక తెప్పించుకొని రెండింటిని క్రోడీకరించి నివేదిక సమర్పించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ను సూచించారు. గత ప్రభుత్వం ఏర్పడక ముందు 22 మంది ముఖ్యమంత్రులు 64 సంవత్సరాలు పరిపాలించి 65 వేల కోట్లు అప్పులు చేశారని, బి.ఆర్.ఎ స్ ప్రభుత్వం 10 సంవత్సరాలలో 8 లక్షల కోట్లు అప్పులు చేసిపోయారని తెలిపారు. వారు చేసిన అప్పులకు నెలకు వడ్డీ 6500 కోట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇంతఅప్పుల భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, ఇందిరమ్మఇళ్లు తదితర సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకుఅందజేస్తున్నట్లు తెలిపారు.చిన్నంబావి మండలంలో 23 మంది మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన మంత్రి మిషన్లు ఇవ్వటమే కాకుండా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఆర్డర్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. చిన్నంబావి మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు లేకుండా బోరు బావుల విద్యుత్ కనెక్షన్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు అర్హులు ఉన్న వారికి మాత్రమే మంజూరు చేస్తామని, తప్పుడు నివేదికలు ఇచ్చిన కొంతమంది పంచాయతీ సెక్రేటరీలు, వార్డు ఆఫీసర్ల పై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. చిన్నంబావి మండల కేంద్రంలో కల్చరల్ భవన నిర్మాణానికి ఒకకోటి రూపాయలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖరం, డి. ఈ శ్రీనివాసులు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, తహసిల్దార్ లు సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు మంత్రి వెంట పాల్గొన్నారు.

## ప్రతిరైతుకు సమానంగా యూరియా అందేలా అధికారుల చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గంలో ప్రస్తుతం 120 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, నేటి రాత్రి వరకు మరో 100 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు కలెక్టరి సందర్భంగా తెలిపారు. యూరియా సరఫరా చేసేటప్పుడు ప్రతి రైతు యొక్క పాస్ పుస్తకం ఆధార్కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, రైతు పాస్ బుక్ ఆధారంగానే యూరియాను, ప్రతి రైతుకు రోజుకు రెండు బస్తాల కంటే అదనంగా అందజేయరాదని తెలిపారు. జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈఓలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,తాడూరు పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి ,నాగర్ కర్నూల్ పిఎసిఎస్ చైర్మన్ బందారు శ్రీనివాస్ రెడ్డి తెలకపల్లి పిఎసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారి పూర్ణచందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## సాతాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**- ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కట్టడం కాంగ్రెస్ సంకల్పం : శివరాజేశ్వరరావు**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని సాతాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ యువ నాయకుడు శివరాజేశ్వరరావు లబ్ధిదారులకు ముగ్గు పోశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ పేరిట ప్రజలను మోసం చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల్లోనే అప్పులు తీర్చుకుంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. మాజీ సర్పంచ్ పద్మమ్మ, పరశురాముడు, పల్లి యువసేన నాయకులు ఆరేపల్లి అర్జున్ యాదవ్, కోల సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి వడ్డే వెంకటయ్య, నారాయణరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపాలరావు, గ్రామ సీనియర్ నాయకుడు తులసయ్యతో పాటు లబ్ధిదారులు, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల స్థాయి బోధనోపకరణాల మేళా విజయవంతం

**- టిఎల్ఎం మేలను ప్రారంభించిన తాసిల్దార్ శ్రీనివాసులు**

**- ఉపాధ్యాయుల సృజనాత్మకతకు వేదిక టిఎల్ఎం మేలా. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి**



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన బోధనాభ్యాసన సామాగ్రి ప్రదర్శన మేళా శుక్రవారం తాసిల్దారు శ్రీనివాసులతో కలిసి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యా యులు ప్రదర్శించిన బోధనోపకరణాలను మండల అధికారులు, ప్రధానోపా ధ్యాయులు పరిశీలించి, క్రియాశీలక పద్ధతుల ద్వారా బోధనలో వినియోగించుకునే మార్గాలను అవగాహన చేసుకున్నారు. ఉత్తమ బోధనోపకర ణాలను రూపొందించిన పాఠశాలలకు బహుమతులు ప్రకటించారు. మొదటి బహుమతి ఎంపీపీ ఎస్ ముష్టిపల్లి, రెండో బహుమతి ఎంపీపీ ఎస్ పెద్దకొత్తపల్లి, మూడో బహుమతి ఎంపీపీ ఎస్ వెన్నచర్ల పాఠశాలలు ఎంపికయ్యాయి. ఎంపికైన పాఠశాల వివరాలు జిల్లాకు పంపిస్తామని ఎంఈఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉత్తమ బోధనోపకరణాలు రూపొందించిన ఉపాధ్యాయులను మండల తహసిల్దార్, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది స్వామి, శివలింగం, ఈశ్వర్, రాము యాదవ్, మురళి, నిరంజన్ పాల్గొన్నారు.

## మెడిటేషన్ యోగాతో మానసిక ఒత్తిడి దూరం : ఇన్చార్జి ప్రిన్సిపాల్



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మెడిటేషన్ యోగాతో మానసిక ఒత్తిడి దూరం అవుతుందని విద్యా ర్థులు తప్పని సరిగా మెడిటేషన్ యోగ చేయాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్ నెస్ టెలి మానస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ఏం వెంకటేష్ హాజరై విద్యార్థులకు మెడిటేషన్ యోగ చేయించారు మెడిటేషన్ చేయడం వల్ల విద్యార్థులు చదువుల వల్ల ఒత్తిడి భయాన్ని తగ్గించుకోవచ్చని విద్యార్థులు ఒత్తిడి తగ్గించుకొని రోజు కళాశాలకు ధైర్యంగా రావచ్చు అని సూచించారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాములు, శ్రీధర్ నరసింహ అనిల్ సోమయ్య అమూల్య తదితరులు పాల్గొన్నారు.

## వేద వ్యాస్ స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా కో ఆర్డినేటర్‌గా పిసిఅశోక్ కుమార్ నియామకం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** విశ్వ మాత మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వేదవ్యాస్ స్వచ్ఛంద సంస్థ జోగులాంబ గద్వాల్ జిల్లా కో ఆర్డినేటర్ గా పీసీ అశోక్ కుమార్ ని నియమిస్తున్నామని, ఇక నుంచి సంస్థ ద్వారా జరిగే సేవా మరియు అవగాహన కార్యక్రమాలను అశోక్ కుమార్ పర్యవెక్షిస్తారని వేద వ్యాస్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు టిజీ రాజు తెలిపారు.

## సోలార్..స్వచ్ఛమైన ఇంధనం, అద్భుతమైన శక్తి వనరు

**- పునరుత్పాదక ఇంధన రంగానికి కొత్త ఊపిరి**

**- టీజీ రెడ్‌కో చైర్మన్ ఏ శరత్**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌరశక్తి వినియోగాన్ని విస్తృతం చేయాలని కృతనిశ్చయంతో ముందడుగు వేస్తోందని ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రంలోని భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా పలు చర్యలు చేపడుతుందని టీజీ రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో టీజీ రెడ్కో చైర్మన్ ఏ. శరత్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, విద్యుత్ శాఖాధికారులు, రెడ్కో అధికారి మనోహర్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న సౌర విద్యుత్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అమలు జరుగుతున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం వివరాలను కలెక్టర్ వివరించారు. అలాగే కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ ప్లాంట్ పురోగతిని కూడా సమీక్షించారు. ఈ సందర్భంగా రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలబెట్టడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటి మీదా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు సౌరశక్తి వినియోగం విస్తరించాలనే సంకల్పాన్ని వివరించారు. ప్రారంభ పెట్టుబడి తప్ప మరిన్ని ఖర్చులు లేకుండా సౌరశక్తి దీర్ఘకాలిక లాభాలు అందిస్తుందని, దీనివల్ల శబ్ద కాలుష్యం లేదా వ్యర్థాల సమస్యలు రాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చే విధంగా సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాలపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన చెప్పారు. నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ శాఖకు చెందిన ఖాళీస్థలాలలో కూడా సౌర ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సంకల్పించామని, దీనికి అనుగుణంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన భూవైశాల్యం, నెలవారీ విద్యుత్ వినియోగ వివరాలను మండల స్థాయిలో సేకరించి నివేదికలు సమర్పించనున్నట్లు కూడా తెలియజేశారు.

## వీపనగండ్ల రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం నిర్మించాలి

**- 40ఏళ్ల కిందట ఏర్పడిన మండలానికి స్వంత భవనం లేకపోవడం సిగ్గుచేటు**

**- వీపనగండ్లలో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలి**

**- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్**



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** వీపనగండ్ల మండలం ఏర్పడి 40 సంవత్సరాలు అవుతున్నా రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం లేకపోవడం సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం వీపనగండ్ల మండల రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి వసతులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తున్న నాయకులు ప్రజల అవసరాలు మాత్రం తీర్చే ప్రయత్నాలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈప్రాంతం నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై...మూడవ సారి రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న జూపల్లి కృష్ణారావు గారు ప్రత్యేక దృష్టి సారించి రెవెన్యూ కార్యాలయానికి స్వంత భవనం నిర్మించడంతో పాటు మండలంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పసుపు, మిర్చి, స్పైసెస్ బోర్డులాగే ఈ మండలంలో మామిడి బోర్డు ఏర్పాటు చేయాలని, అలాగే మామిడి మార్కెట్ లేక హైదరాబాద్ కు రైతులు వ్యయప్రయాసలతో వెళ్తున్నారు కాబట్టి స్థానికంగా మార్కెట్ సౌకర్యం కల్పించాలన్నారు. మామిడి ఆధారిత ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించి, మహిళా సంఘాలను ఏకం చేసి చిన్న నుంచి భారీ పరిశ్రమలను స్థాపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, బత్తుల జితేందర్, రాఘవేందర్, కృష్ణప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నారై సహకారంతో జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థులకు ఉచిత ప్యాడ్ల పంపిణీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. మాజీ ఎంపీపీ తిప్పర్తి నరసింహారెడ్డి కుమారుడు, ఎన్నారై అయిన ప్రశాంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమానికి నిధులు సమకూర్చారు. విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా పాఠశాల స్థాయిలో ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,మండల విద్యాధికారి చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా అనంతరెడ్డితో పాటు నాయకులు తిప్పర్తి నరసింహారెడ్డి, నరసింహారావు, శ్రీను, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలానికి ఆటలు ముఖ్యం

**- ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్**



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో ఫార్మసి ఆడిటోరియంలో ధ్యాన్చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ స్పోర్ట్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య జి ఎన్ శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్ట్ 29, 1905న ధ్యాన్ చంద్ గజన్మించారని, ఆయన జన్మదినాన్ని జాతీయ స్పోర్ట్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, అదేవిధంగా స్పోర్ట్స్ శారీరక దృఢత్వంతో పాటు మానసిక బలానికి దోహదపడతాయని, మనిషి జీవితంలో ఆటలు ఒక భాగం కావాలని, పాలమూరు యూనివర్సిటీలో సువిశాలమైన స్పోర్ట్స్ కాంప్లెక్స్ మరియు సింథటిక్ ట్రాక్స్ వాలీబాల్ కోర్ట్స్ ఫుట్బాల్ కోర్టు నిర్మించామని అన్నారు.విద్యా సంవత్సరము రెండు కోర్సులు లా మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు చేరుతున్నందున వారికి సరిపడా సదుపాయాలు కల్పిస్తామని, యూనివర్సిటీ విద్యాపరంగానే కాకుండా స్పోర్ట్స్ పరంగా అగ్రగామిగా నిలవడానికి శాయ శక్తుల కృషి చేస్తున్నామని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య పూస రమేష్ బాబు మాట్లాడుతూ యూనివర్సిటీ లో స్పోర్ట్స్ పెద్దపీట వేస్తున్నామని అన్నారు. అనంతరము వివిధ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్ బహుమతులు మెమెంటోలు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ, కన్వీనర్ డాక్టర్ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ రవికాంత్, కర్ణాకర్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతరులు విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
30 ఆగష్టు 2025

# విద్యా నాణ్యతను పెంచి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే (టిఎల్ఎం) మేళ

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** విద్యా నాణ్యతను పెంచి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా బోధన చేయడమే (టి.ఎల్.ఎమ్) మేల లక్ష్యమని వినూత్న బోధనా పద్ధతులను ప్రోత్సహించడం విద్యా విషయాలపై విద్యార్థులకు ఆసక్తి కలిగించడం తెలంగాణ ప్రజా ప్రభుత్వం విద్యాభివృద్ధికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తుందని టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవార అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునూతల మండలం మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి బోధనాభ్యసన సామాగ్రి మేళా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి (టిఎంఎల్) మేళా అనేది పాఠశాలల్లో విద్యార్థులకు సులభంగా, వినూత్నంగా పాఠాలను నేర్పడానికి, వారికి విషయంపై ఆసక్తి కలిగించడానికిఉపాధ్యాయులు తయారు చేసిన బోధనా సామగ్రిని ప్రదర్శించే ఒక ప్రదర్శన. ఈ మేళాలో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా తయారుచేసిన వివిధ రకాల బోధనా పరికరాలను ప్రదర్శిస్తారు, ఇవివిద్యార్థుల అభ్యాసన ప్రక్రియను మెరుగుపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జావలిన్‌త్రో విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి



**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి, జావెలిన్ త్రోలో రాష్ట్రస్థాయికి ఎంపికైన టి.శేఖర్‌ను శుక్రవారం సూర్య విలేకరి అభినందించారు. శేఖర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నారు. వారి ప్రతిభ వెలికితీయడానికి ప్రభుత్వాలు ప్రత్యేక కోచ్‌లనునియమించాలి. ప్రతిమండలంలో క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేస్తే గ్రామీణ విద్యార్థులు జాతీయస్థాయికి చేరుకోవచ్చు" అని విజ్ఞప్తి చేశారు.నన్ను క్రీడల వైపు ప్రోత్సహించి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యేలా మార్గనిర్దేశం చేసిన మా పాఠశాల పీడి బాలసుబ్రహ్మణ్యం సార్ కు ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి సార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు.

# మోజర్ల ఉద్యాన కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** కేంద్ర క్రీడలు మరియు యువజన మంత్రిత్వ శాఖ వారి మార్గదర్శకంలో పెద్ద మందడి మండల పరిధిలోనీ మోజర్ల ఉద్యాన కళాశాలలో శుక్రవారం రోజు హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని స్మరించుకుంటూ జాతీయ క్రీడా దినోత్సవాన్ని యన్ ఎస్ యస్ ఆఫీసర్ కె. భాస్కర్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. "క్రీడా స్ఫూర్తి: ఆరోగ్యం, ఐక్యత" అనే థీమ్‌తో 2025 సంవత్సరంలో ఈ దినోత్సవం నిర్వహించారు. మొదటి రోజులో భాగంగా ధ్యాన్‌చంద్‌కి నివాళ్లు అర్పించారు మరియు విద్యార్థులతో ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేయించారు. అలాగే బాలిక విద్యార్థులకు స్పూన్ రేస్, మ్యూజికల్ చైర్స్ మరియు సీనియర్ సిటిజన్స్ కి 300 మీ స్పీడ్ వాక్ నిర్వహించారు. క్రీడల ద్వారా ఆరోగ్యం, శారీరక దృఢత్వం, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుందని అసోసియేట్ డీన్ డా.పి.సైదయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డా షహనాజ్, అసోసియేట్ ప్రొఫెసర్, నా టీచింగ్ స్టాఫ్ వెంకటేష్, కుర్మయ్య, అబ్రహం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఏలాంటి సమస్యలు రాకుండా చర్యలు : జిల్లా ఎస్పీ



**గద్వాల్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఉన్న యూరియ సరఫరా కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా పోలీస్ శాఖ పరంగా తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపిఎస్ తెలిపారు. జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో రైతులకు యూరియ సరఫరా చేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాల వద్ద సిబ్బందిని కేటాయించడంతో పాటు అధికారులు అక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. రైతులకు క్యూ లైన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా చూడటంతో పాటు, ఎప్పటికప్పుడు యూరియ సరఫరాకు సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

# అర్ధరాత్రి దట్టమైన అడవిలో వాగు దాటించి రక్షించిన ఎస్సై

## - సాహసంతో ఇద్దరి ప్రాణాలు కాపాడిన ఎస్సై వెంకటేశ్ గౌడ్‌కు ప్రశంసలు





**లింగాల, మేజర్ న్యూస్:** కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎంతో సాహసంతో అర్ధరాత్రి వేళ మండల పరిధిలోని దట్టమైన నల్లమల అడవిలోకి వెళ్లి అర్ధరాత్రివేళ ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు దాటించి ఇద్దరి ప్రాణాలు రక్షించి అందరికి ఆదర్శనంగా నిలిచారు లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్. వివరాలలోకి వెళ్ళితే పెద్ద కొత్తపల్లి గ్రామానికి చెందిన జంపన్న, వెంకటస్వామి అనే ఇద్దరు వ్యక్తులు మూగజీవాలకు పసరు మందు సేకరణ కోసం గురువారం ఉదయం తమ ఊరినుండి బయలుదేరి లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి శివారులలోని దట్టమైన నల్లమల అడవిలో గల గిరిజ గుండాల వద్దకు సాయంత్రం చేరుకున్నారు. తమకు కావాల్సిన మూలికల పసరు మందుకై వెతుకుతూ అడవిలోకి వెళ్లి చీకట్లో దారి తప్పారు.ఎంత వెతికిన దారి కనిపించకపోవడంతో వారిద్దరు ఆందోళన చెందుతూ చీకటి పడింది దారి తప్పాము, మాకు దగ్గర్లో వినాయకిడి పాటలు వినిపిస్తున్నాయని కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్ ద్వారా రోదిస్తూ తెలిపారు. బాధితుల, కుటుంబసభ్యుల ద్వారా సంఘటన గురించి తెలుసుకున్న లింగాల ఎస్సై వెంకటేష్ గౌడ్ వారిద్దరికీ ధైర్యాన్ని, భరోసాను ఇస్తూ ఎక్కడికి వెళ్లకుండా తామున్న చోటనే ఉండాలని వారికీ సూచించారు. గురువారం రాత్రి పోలీస్ సిబ్బందితో కలిసి అప్పాయిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులను వెంటబెట్టుకొని దట్టమైన అడవిలో వాళ్ళిద్దరి కోసం ఫోన్ లొకేషన్ ద్వారా వెతుకుతు అర్ధరాత్రివేళ వాళ్ళిద్దరికీ ఆచూలి తెలుసుకున్నారు. అర్ధరాత్రి ఒకపక్క ముసురు కురుస్తున్న వారిని రక్షించేందుకు దాదాపు రెండు కిలోమీటర్లు అడవిలో బురద లో నడుస్తూ బాణాల గ్రామ సమీపంలో ఉన్న రుసువు చెరువు అలుగు నిండి లొద్ది మల్లయ్య వెళ్లే వాగు చాలా పెద్దగా ఉన్నందున అర్ధరాత్రి 12 దాటిన తర్వాత వారు ఉండే ప్రదేశానికి చేరుకున్నామన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు అవతల వైపున 20 మీటర్ల దూరంలో చిక్కుకొని ఉన్న వాళ్ళిద్దరిని కాపాడడం కోసం ఎస్సై వెంకటేష్ గౌడ్,అప్పాయి పల్లి యువకుడు కృష్ణ మరికొందరు వేగంగా ప్రవహిస్తున్న లోతైనా వాగులో ఎంతో సాహసంతో దిగి బాధితులను తాడు సహాయంతో వాళ్ళిద్దరిని రక్షించారు. విధుల పట్ల అంకితభావంతో అర్ధరాత్రి వేళ దట్టమైన అడవిలోకి వెళ్లడమే కాక గత కొన్ని రోజుల నుంచి ముసురుతో కురుస్తున్న వానకు అడవి ఎగువ వైపు నుంచి ఉధృతంగా ప్రవహిస్తూ ఉన్న లోతైనా వాగులోకి దిగి ఇద్దరి ప్రాణాలను కాపాడిన ఎస్సై వెంకటేష్ గౌడ్ ను మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు అభినందిస్తూ ప్రశంసించారు. ఆయన వెంట అప్పాయిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొగిలి నిరంజన్, రామావత్ చందర్, సంతోష్, రాజు, తులసిరామ్, బాణాలకు చెందిన నలుగురు యువకులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

## - కళ్యాణలక్ష్మి షాదిముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు 35 మంది సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు రూ.7,64,500 కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులు 35 మందికి రూ 100116 చొప్పున మొత్తం రూ. 3,80,4408 సంబంధించి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు మరో వారం రోజుల్లో పాఠశాలలకు, వసతి గృహాలకు సంబంధించిన నూతన భవనాల నిర్మాణాలకు కావలసిన అనుమతులు జారీ అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు పెద్దమందడి మండలానికి మార్కెట్ గోదాములు పెద్దమందడి, వనపర్తి రోడ్డు పనులు త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు నిరుపేదలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే తెలిపారు ఇసుక కావలసిన లబ్ధిదారులు అధికారులకు ముందస్తు సమాచారం అందించి సమకూర్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జడ్పిటిసిలు వెంకటస్వామి, రమేష్ గౌడ్, గట్టు యాదవ్, మణిగిల్ల తిరుపతిరెడ్డి, టైలర్ రవి, మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద ధన్వాడ గ్రామంలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**రాజోలి మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మొదటి విడత చెక్కుల పంపిణీ యూరియా కొరత ,రైతుల అవస్థల పాపం బీజేపీదే. చిన్న తాండ్రపాడు నుండి పెద్ద దన్వాడ గ్రామంవరకు రోడ్డు గుంతలు ఎక్కువగా ఉండడంతో తన సొంత ఖర్చులతో చిన్న తంద్రపాడు నుంచి పెద్ద ధన్వాడ వరకు మట్టి రోడ్డు వేయించి న సంపత్ కుమార్ ఈరోజు(శుక్రవారం) రాజోలి మండలం పెద్దధన్వాడ గ్రామంలో ఇటీవల నిర్మించిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు జమ అవడంతో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డా. ఎస్. ఏ సంపత్ కుమార్ అట్టి ఇల్లనుపరిశీలించి వారికి సంబంధిత చెక్కులను అందజేయడం జరిగింది. మరియు పెద్ద ధన్వాడ ప్రాంత ప్రజల కోరిక మేరకు గద్వాల నుంచి చిన్న తాండ్రపాడు, పెద్ద ధన్వాడ, చిన్న ధన్వాడ, ప్రాంతాల మీదుగా ప్రభుత్వ బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరిన వెంటనే గద్వాల జిల్లా డిపో మేనేజర్‌కి సంపత్ కుమార్ వినతి పత్రం రాసి పంపడం జరిగింది.

# స్థానిక సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 1న బిజెపి జిల్లా కలెక్టరేట్ ముట్టడి

## - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** శుక్రవారం రోజు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా నూతన పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ 6గ్యారంటీలు 421 హామీల మాటున తెలంగాణ ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండేళ్లయిన ఒక్క హామీ కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి హైకోర్టు మొట్టికాయలతో సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ విడుదల చేస్తే బిజెపి పార్టీ వార్డు మెంబర్ సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి మున్సిపల్ ఎన్నికలకు బిజెపి సిద్ధంగా ఉందని వార్డు మెంబర్ నుంచి జిల్లా పరిషత్ వరకు ఒక స్థానానికి ఆరుగురు అభ్యర్థుల జాబితా జిల్లా పార్టీకి చేరిందని పదేళ్ల టిఆర్ఎస్ రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు విసిగిపోయిన తెలంగాణ ప్రజలు రాష్ట్రంలోప్రత్యామ్నాయ వేదికగా బిజెపిని విశ్వసిస్తున్నారని నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర పార్టీ సూచన మేరకు అన్ని మండలాలు మున్సిపాలిటీ కేంద్రాలలో స్థానిక సమస్యలు, హామీల వైఫల్యాలపై ధర్నాలు ర్యాలీ ఆందోళన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని మండల స్థాయిలో బిజెపి ఆందోళనలకు ప్రభుత్వం దిగివచ్చే అవకాశం కనిపించడం లేదని ప్రభుత్వం మెడల్ వంచి సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా స్థాయిలో పెద్ద ఎత్తున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర లేదా జాతీయ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని శాసనసభ్యులు ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు పార్లమెంటు సభ్యులు ఒక్క రూపాయి రాష్ట్ర ప్రభుత్వ నిధులు తేలేని అసమర్ధ రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ పెద్ద ఎత్తున పోరుబాట చేపట్టనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి లరెడ్డి వెంకట్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని హేమారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు శ్రీనివాస్ గౌడ్ కల్పన జిల్లా కోశాధికారి బండారు కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శీను, కొత్తకాపు శివారెడ్డి,రాఘవేందర్ గౌడ్,మురార్జీ నాయక్, గొర్లబాబురావు, పద్మావతి, కార్యదర్శులు కొన్నూరు రామ్ రెడ్డి,జంగం సురేందర్, కాటమొని కృష్ణ గౌడ్, తిరుపతయ్య, మనీవర్ధన్ సాగర్, సరోజ, మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఐటీ కన్వీనర్ అంజి యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ ఆనంద్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న కర్ణాటక రాష్ట్ర మంత్రి ఎన్ ఎస్. బోసురాజు



అలంపూర్ మేజర్‌న్యూస్: శుక్రవారం కర్ణాటక రాష్ట్ర మైనర్ ఇరిగేషన్ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు ఎన్ ఎస్. బోసురాజు ఆయన సతీమణి జోగులాంబ గద్వాల జిల్లా లోని శ్రీ శ్రీ బాల బ్రహ్మేశ్వర జోగులాంబ అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.వారికి స్వాగతం పలికిన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ,మహాలక్ష్మీ దంపతులు, అనంతరం వారిరువురు కలిసి శ్రీ జోగులాంబ అమ్మవారి దేవాలయం ప్రత్యేక పూజలు మరియు చండీ హోమ న్నీ నిర్వహించారు. మంత్రి మరియు సంపత్ కుమారుకు దేవాలయ అర్చకులు పూర్ణ కుంబంతో స్వాగతం పలికి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి తో కలిసి దేవాలయ విశిష్టత, అభివృద్ధి తదితర అంశాలు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వీరి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్,దేవాలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బోధనభ్యాసన సామాగ్రి విద్యార్థులకు చాలా కీలకమైనది : మండల విద్యాధికారి బాల్ రెడ్డి



రేవల్లి మేజర్‌న్యూస్: విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలను పెంపుదించడంలో బోధనాభ్యాసన సామాగ్రి పాత్ర చాలా కీలకమైనదని మండల విద్యాధికారి బాల్ రెడ్డితెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామాల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు టీఎల్ఎం మేళాను నిర్వహించారు. సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలు, ఎంపీడీవో నరసింహ రెడ్డి, ఎస్ఐ రజిత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తయారుచేసిన బోధన అభ్యాసన సామాగ్రిలు పరిశీలిస్తూ అద్భుతంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు బోధించే సమయంలో ఉపయోగిస్తే అర్థవంతమైన అభ్యాసన అందుతుందన్నారు. అనంతరం క్రీడ విద్యార్థులకు సింగిల్ విండో చైర్మన్ లోడే రఘు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

### - సిపిఐ మండల కార్యదర్శి జి. రంగన్న



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: నీటి మునిగిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి నీటి ప్రభావం వల్ల రైతుల నష్టపోకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని మల్దకల్ మండల సిపిఐ కార్యదర్శి జి.రంగన్న డిమాండ్ చేశారు. మల్దకల్ మండలంలోని ఎల్కూర్ గ్రామ శివారులో 560 సర్వే నెంబరులో కాలువలు తవ్వినప్పటి నుంచి అక్కడి స్థానిక రైతులు 10ఏళ్ల పైబడి పంటలో నీరు నిలవడం వల్ల నష్టపోతునే ఉన్నారని, రైతులు వరిచేను వేసిన పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు 560 సర్వే నెంబర్లో నీళ్లు ఆగకుండా ప్రస్తుతం ఉన్న కాల్వకు అడ్డంగా డ్రైనేజీ కాలువల డ్రైనేజీ బ్రిడ్జ్ లాగా ఏర్పాటు చేసి ఆ రైతుల పొలంలో నీరు ఆగకుండా పాతకాలం పద్ధతిన నీరు పోయే విధంగా వెంటనే కాలువను ఏర్పాటు చేయాలని రైతుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ తరపున ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎద్దుల బజారన్న, ఎద్దుల గోవిందు. జయన్న. శీను.పెద్ద మద్దిలేటి. నారాయణ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు ఆర్థిక సాయం అందించిన మండల బిఆర్ఎస్ నాయకులు



మరికల్ మేజర్‌న్యూస్: తిలేర్ గ్రామం కుమ్మరి వెంకటయ్య రైతుకి తన పశువులు ఉండే పాక కూలి పడటంతో పశువులకు గాయాలు అయినవి. వాటి చికిత్స కొరకు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల 10000 (పదివేల రూపాయల)ఆర్థిక సాయం అందించడం జరిగింది. హన్మి రెడ్డి. రాజవర్ధన్‌రెడ్డి, సంపత్ కుమార్, లంబాడి తిరుపతయ్య,వీర బసంత్ శెట్టి. అశోక్, సురిటి చంద్ర శేఖర్, పెంటమిది నర్సిములు, కృష్ణారెడ్డి, అచ్చు శ్రీను, మతిన్ బస్వారాజ్, పెంటన్న గౌడ్, విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలచేతి నైపుణ్యాలతో రూపుదిద్దుకున్న వ్యాపారం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అండ

### - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: మహిళల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దీంతో మహిళలు మరింత ఆర్థికంగా ఎదగాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో నంద నీతి ఆయోగ్- ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఆకాంక్ష హాట్ %-% ఎగ్జిబిషన్ %d% సేల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కటింగ్‌చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే జోగులాంబ గద్వాల టౌన్ చెందిన మహిళలు ఏర్పాటు చేసి వివిధ స్టాళ్లను సందర్శించి, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రోత్సహించడం జరుగుతుందని ఇందిరమ్మ మహిళా శక్తి ద్వారా మహిళలకు అన్నికాలాలుగా అండగా నిలవడం జరుగుతుంద న్నారు. మహిళల స్వహస్తాలతో రూపొందించిన హ్యాండ్లూమ్ వస్త్రాలు, గద్వాల్ పట్టు చీరలు,సేంద్రీయ ఉత్పత్తులు, పర్యావరణహిత వస్తువులు, చేతిపనుల క్రాఫ్ట్, ఆహార పదార్థాలు అన్నీ విశిష్ట నాణ్యతతో తయారై ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని అభినం దించారు. మహిళల ప్రతిభ, సృజనా త్మకత వర్ధించలేనిదని,ఇంత మంచి నైపుణ్యం ఒక్క గద్వాల్ లోనే పరిమితం కాకుండా మరింత విస్తృతంగా ప్రచుర్యం పొందాలని సూచించారు. గద్వాలలో మాత్రమే కాకుండా హైదరాబాదులో శిల్పారామంలో ఐక స్టాల్స్‌ను మరియు అల్లంపూర్ జోగులాంబ దేవాలయంలో కలెక్టర్ కార్యాలయంలో స్టాల్స్ ను ఏర్పాటు చేసి ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ నర్సింగ్ రావు , మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు , మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ మాజీ కౌన్సిలర్స్ మురళి, పూడూరు కృష్ణ,శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, నాగరాజు, నాయకులు రిజ్వాన్, సుధాకర్, నజీర్ అహ్మద్, మైలగడ్డ చంద్రశేఖర్, గోవిందు, రామాంజనేయులు నాగేంద్ర యాదవ్ లక్ష్మన్న,దౌలన్న, కొత్త గణేష్, వీరేష్, ప్రవీణ్ ఫయాజ్, రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది

### - ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు



గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్: సంస్కార్ పాఠశాల జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకుంది. సంస్కార్ పాఠశాల నేడు, ఆగస్టు 29, 2025న, విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు అతిథులను ఒకచోట చేర్చి జాతీయ క్రీడా దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి డిఎస్‌డిఓ జితేందర్, జిడిఎఫ్ఏ అధ్యక్షుడు బండల వెంకట రాములు, ఫిజికల్ డైరెక్టర్ కె. ఆనంద్‌కుమార్ (అమరావతి), మరియు జిడిఎఫ్ఏ కార్యదర్శి విజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. క్రీడా విద్యార్థులకు ఎంతో భవిష్యత్తు ఉందని అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో ఈవెంట్లను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథులు కొత్తగా ఎన్నికైన పాఠశాల నాయకులకు వారి బ్యాడ్జ్‌లు మరియు సాషెస్‌లను కూడా అందించారు, ఇది వారి నాయకత్వ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ స్వాతకోత్సవ కార్యక్రమం పాఠశాల సమాజం పట్ల నాయకత్వం, బాధ్యత మరియు నిబద్ధత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. చైర్మన్ వి. గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వి. శ్రీనివాస్ రెడ్డి , కరస్పాండెంట్ వి. మధులికా రెడ్డి, ప్రిన్సిపాల్ వి. సంధ్యా రెడ్డి మరియు అంకితభావంతో కూడిన బోధనా సిబ్బంది ప్రోత్సాహం మరియు మద్దతుతో ఈ కార్యక్రమం సాధ్యమైంది, వారు విద్యార్థులను ప్రోత్సహించి వారి అత్యుత్తమ పనితీరును ప్రశంసించారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయించినా కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవు

- ఎరువులను ఎమ్మార్పీ ధరకే రైతులకు ఇవ్వాలి
- ఇతర ప్రొడక్ట్స్‌ను అంటగట్టొద్దు
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్: జిల్లాలో ఎరువులను అధిక ధరలకు విక్రయించినాకృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో 80 శాతం ఎరువుల విక్రయాలు సాఫీగా సాగాయని, మరో పక్షం రోజుల పాటు కొనసాగే 20 శాతం ఎరువుల విక్రయాలు కూడా అలాగే ఉండాలని ఆమె సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా ఎరువుల డీలర్లకు జిల్లా స్థాయి సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని డీలర్లు వ్యాపార లావాదేవీలు నిర్వహించుటలో వ్యవసాయ శాఖ సూచించిన నియమాలుజాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని ఆదేశించారులేని పక్షంలో సంబంధిత చట్టల ప్రకారం తగిన చర్యలు తీసుకోవడంజరుగుతుందన్నారు. ఎరువులు విక్రయించేందుకు సరైన లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని, అలాగే లైసెన్సు నూతనీకరణ కోసం 30 రోజుల ముందుగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎమ్మార్పీ ధరలకన్నా ఎక్కువ ధరకు విత్తనాలు, ఎరువులు పురుగుమందులు రైతులకు విక్రయించరాదన్నారు. ఎరువులు తప్పని సరిగా ఈ - పాస్ యంత్రం ద్వారానే అమ్మాలని, ఈ-పాస్ ఈ పాస్ మిషన్ లో ప్రతి రోజు "క్లోసింగ్ బ్యాలెన్స్" నమోదు చేయాలని చెప్పారు. ఎరువులు రైతుల%శీ%d"రికి అందుబాటులో ఉండేటట్లు చూడాలన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో అమ్మరాదన్నారు. ఎరువులతో పాటు ఎటువంటి ఇతర ప్రొడక్ట్స్ ను రైతులకు బలవంతంగా విక్రయించరాదని, అలా చేస్తే ఆ డీలర్ల పై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అమ్మిన ఎరువుల సంబంధించిన బిల్లులు వాటికి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. స్టాక్ బోర్డ్ (నిల్వ పట్టిక) మరియు ధరల పట్టిక తప్పనిసరిగా కొనుగోలు దారులకు కనబడునట్లుగా ప్రదర్శించాల న్నారు. ప్రతి రోజు నిల్వ పట్టిక తప్పనిసరిగా "అప్ డేట్ చేయాలన్నారు. ఎరువుల అమ్మకం విషయములో ఫారం-"0" లు లైసెన్సులో నమోదు కాకుండా ప్రొడక్టు అమ్మరాదు, నిల్వ చేయరాదని తెలిపారు. లైసెన్సు డీలర్ల షాపులో స్పష్టంగా కనిపించేటట్లు ప్రదర్శించాలని,దుకాణం యొక్క పేరు (నేమ్ బోర్డు), డోర్/షాప్ నెంబరు తప్పనిసరిగా కనబడేటట్లు పెయింట్ చేయించాలన్నారు. స్టాక్ రిజిస్టరు మరియు బిల్లు పుస్తకం విధిగా మండల వ్యవసాయ అధికారి,సహాయ వ్యవసాయ సంచాలకుల సర్టిపై సంతకం చేయించుకోవాలని, లేనిచో అమ్మకం ప్రారంభించరాదన్నారు. స్టాక్ రిజిస్టరు తప్పని సరిగా ప్రతి సంవత్సరం మార్చుకోవాలన్నారు. అమ్మకాలు ముగియగానే ఏ రోజు ఆ రోజు రిజిస్టరు లో నిల్వలు సరి చూసుకొని "అప్ డేట్ చేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం అమ్మకం ప్రారంభానికి ముందురోజు నిల్వలు స్టాక్ రిజిస్టర్ అప్ డేట్ చేశామో లేదో సరి చూసుకోవాలన్నారు. దుకాణంలో స్టాక్ రిజిస్టరు, బిల్లు పుస్తకం, ఇన్ వాయిస్ లు అందుబాటులో ఉండాలనీ అధికారులు పరిశీలనకువచ్చినప్పుడు తప్పనిసరిగా చూపించాలనీ,షాపుగాని లేక గోడౌన్ మార్చినపుడు క్రొత్త డోర్ నంబర్ లైసెన్సులో విధిగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో డీఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. ఎరువుల విక్రయాలు విషయంలో డీలర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉన్న స్టాక్ ను సక్రమంగా విక్రయించాలని చెప్పారు. ఇటీవలే నారాయణ పేట మండలం జలాల్ పూర్ గ్రామం వద్ద అక్రమంగా తరలిస్తున్న 34 బస్తాల యూరియా ను పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, వ్యవసాయ శాఖ ఏవోలు ఏఈవోలు, జిల్లాకు చెందిన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## చాకలిపల్లి వాసుకి మద్రాస్ విశ్వవిద్యాలయం సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన డాక్టర్ పోతుల వెంకటేశ్వర్ రెడ్డికి మద్రాస్ విశ్వవిద్యాలయం మెరీనా ఆవరణలో సన్మానం చేసినట్లు తెలిపారు భువనచంద్ర సాహితీ సాగరం-సృజనాత్మక హరివిల్లు అనే అంశంపై ఈనెల 28 29 తేదీలలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సులో డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి పాల్గొని భువనచంద్ర సినీ గీతాలు-వైభవం అనే అంశంపై పత్ర సమర్పణ చేసినందుకు సదస్సు నిర్వాహకులు సన్మానించారు ఈ కార్యక్రమంలో మద్రాస్ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆచార్య విస్తాలి శంకర్రావు సినీ గీ రచయిత భువనచంద్ర ప్రముఖ సినీగీ రచయిత దర్శకుడు విద్యాసాగర్ ప్రముఖ సినీ గేయ రచయిత వనమాలి వేద విజ్ఞాన వేదిక అధ్యక్షులు జీకే రెడ్డి చెన్నై ప్రముఖ భారతీయ చలనచిత్ర నటి ప్రభా యోగాలయ రీసెర్చ్ హెూండర్ విశ్వర్షి డాక్టర్ వాసవి వసంత కుమార్ డాక్టర్ పాండురంగం కలియప్ప డాక్టర్ మాదా శంకర్ బాబు విశ్వవిద్యాలయం విద్యార్థులు సాహితీ ప్రియులు పాల్గొన్నారు.

## దశదినకర్మలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** జానంపేట గ్రామంలో రిపోర్టర్ గుంటి వేణు మాతృమూర్తి కొన్నిరోజుల క్రితంమరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శుక్రవారం దశదినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది. వేణు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులతో పాటు శ్రీరంగాపూర్ మండల నాయకులు పృథ్వీరాజ్, శ్రీరంగాపూర్ ఉపసర్పంచ్ శివసాగర్, జానంపేట తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, మండల పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ జె పర్వతాలు, పెబ్బేరు మండల పార్టీ అధ్యక్షులు వనం రాములు, పెబ్బేరు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డే రమేష్, వేణు, జానంపేట చాపల పర్వతాలు,సోషల్ మీడియా కన్వీనర్ ఖయ్యూం, పెద్ద కురుమన్న,మాజీ ఉపసర్పంచ్ శివకుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రుణ మాఫీని అమలు చేయాలని కలెక్టర్‌కి వినతిపత్రం



**గద్వాల్ మేజర్ న్యూస్ :** సమాచార హక్కు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎండి నిషాక్, ఉపాధ్యక్షులు టి రామ్మోహన్ రెడ్డి లు తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేనేత కార్మికులు కలెక్టర్ కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన చేనేత రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని వినతిపత్రం అందించారు. కొంతమంది చేనేత కార్మికులకు బ్యాంక్ అధికారులు వసూళ్లకు ఒత్తిడి చేస్తున్నారని, దీనివల్ల చేనేత కార్మికులకు ఇబ్బందికరంగా మారిందని అందుకొరకే ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అతి త్వరలో చేనేత రుణమాఫీ అమలు చేయాలని కలెక్టర్ ని కోరడం మరియు అందుకు కలెక్టర్ గారు స్పందిస్తూ జిల్లా లెవెల్ మీటింగ్ కంప్లీట్ చేసి గవర్నమెంట్ కి పంపించడం జరిగింది త్వరలోనే రుణమాఫీ జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకాన్ని అమలు చేసి నేత కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది అందుకు కూడా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి గద్వాల్ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ మోహన్ రెడ్డి, గద్వాల్ తాలూకా అధ్యక్షుడు రవి, ఐజా ధరూర్ మండలాల అధ్యక్షులు విష్ణు హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరెక్షన్స్ అసోసియేషన్ అలంపూర్ తాలూకా అధ్యక్షుడు బాలరాజు చేనేత కార్మికులు పోతు వీరేష్ వీరన్న మేడం వెంకటేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పట్టణంలో గణేష్ మండపాలను సందర్శించిన ఆర్ఎస్ఎస్, విహెచ్ పి,భజరంగ్ దళ్ నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** పట్టణంలోని గణేష్ మండపాలను విశ్వహిందూ పరిషత్ , బజరంగ్ దళ్, నగర ఉత్సవ కమిటి, ఆధ్వర్యంలో శుక్రవారం సందర్శించడం జరిగింది. మండపాల అలంకరణలను, వివిధ సాంస్కృతిక ,సామాజిక కార్యక్రమాల వివరాలను మండపాల నిర్వాహకులను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ నాయకులు డాక్టర్ మధన్ మోహన్ రెడ్డి తో పాటు విహెచ్ పి నాయకులు భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

### - సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అన్ని విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర అన్ని ప్రభుత్వ విభాగాలలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ పేరుతో ఉద్యోగ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం, వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఒప్పంద, పొరుగు సేవల పేరుతో చేస్తున్న శ్రమ దోపిడీని ఆపాలని,ఇకనైనా వారికి ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోనే రిజిస్ట్రేషన్ విభాగంలో 2024 జనవరి నుండి ఇప్పటి వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఏస్సీ వసతిగృహ కార్మికులకు 10నెలలు, బీసీ వసతి గృహ కార్మికులకు 6నెలలు,ఎక్సైజ్,ల్యాండ్, వ్యవసాయ, భూగర్భ, ఇండస్ట్రీ విభాగాలలో ఐదు నెలలు,హార్టీ కల్చర్ విభాగంలో 4 నెలలు ఐకేపీ వివోఏ ఉద్యోగులకు 3నెలలు ఈ విదంగా అనేక ప్రభుత్వ విభాగలలో పని చేస్తున్న ఉద్యోగ కార్మికులు వేతనాలు రాక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు.నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంచడంతోపాటు రెన్యూవల్ కూడా చేయకుండా ఉద్యోగ, కార్మికులను అభద్రతాభావంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు.ఇంటి అద్దెలు,కుటుంబ సభ్యుల విద్యా, వైద్య ఖర్చులకు రోజువారీ జీవనానికి అప్పులు తెచ్చుకొని జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.104 ఉద్యోగులకు కంటిన్యూషన్ ఆర్డర్ రాలేదని,గ్రామపంచాయతీ వర్కర్లకు మల్టీపర్పస్ విధానం పేరుతో అదనపు పని భారాలను మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పియఫ్ ని ఏజెన్సీ లు, ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయినట్లు ఉన్నదని నెలల తరబడి కార్మికుల ఖాతాలలో జమ చేయకుండా పెండింగ్‌లో ఉంచిందని అన్నారు. ఈ.ఎస్.ఐ సక్రమంగా అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. అన్ని ప్రభుత్వ విభాగలలోని కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,అంతవరకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని,అన్ని విభాగాల కార్మికులకు వెంటనే రెన్యువల్ ఉత్తర్వులు జారీ చేసి పఅన్ని ప్రభుత్వ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి,సిబ్బందిని పెంచి అదనపు పని భారాలు తగ్గించాలని లేనిపక్షంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను కలుపుకొని ధీర్ఘ ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దేవన్న, మన్యం,రఘు,నవీన్, శ్రీహరి, చందు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి : అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2 వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న ( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే న్యాయం చెయ్యాలి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు టి.రామాంజనేయులు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** దౌదర్ పల్లి దగ్గర ప్లాట్ లు కోల్పోయి కోర్టుకు వెళ్లిన లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేసి బాధితులకు ప్లాట్లు వచ్చే విధంగా కృషి చేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు టి. రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 అప్పటి ప్రభుత్వ హయాంలో దౌదర్ పల్లి దగ్గర దాదాపు 1700 ప్లాట్ లను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగిందని అట్టి ప్లాట్ లను మొత్తం 2021లో బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని లాక్కొని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మెడికల్ కాలేజీ లను నిర్మిస్తామని చెప్పి లబ్ధిదారులకు అన్యాయం చేశారన్నారు.ఇట్టి దౌర్జన్యం కు నిరసనగా దాదాపు 700 మంది లబ్ధిదారులు హై కోర్ట్ కు వెళ్లడంతో హై కోర్ట్ ఆ లబ్ధిదారులకు న్యాయం చేయాలని చెపుతూ తక్షణమే వారికి డబల్ బెడ్ ఇల్లు కేటాయించాలని కోర్టు అనుమతి ఇచ్చిందని తెలిపారు. ప్లాట్ లు పోగొట్టుకొని రోడ్డున పడ్డ లబ్ధిదారుల పరిస్థితిని అర్థం చేసుకొని, కోర్ట్ తీర్పును పరిగణనలోకి తీసుకొని కోర్ట్ కు వెళ్లిన సందర్భంలో కోర్ట్ ద్వారా వచ్చిన విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని లబ్ధిదారులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట్రాములు, అక్కల రమాదేవి,జిల్లా ఉపాధ్యక్షులు మల్లెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,బలిగేరా నల్లా రెడ్డి,హానిమి రెడ్డి,బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర రెడ్డి,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నరసింహ, మాజీ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, నాగయ్య,బిజెపి నాయకులు మైలగడ్డ రాములు ,రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీ కేంద్రం దగ్గర ఎస్పీ ఆదేశాలతో పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఐజ ఎస్సై



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఐజ పట్టణ పరిధిలో శుక్రవారం రోజున పాత బస్టాండ్ పరిధిలో గంజి గోదాం దగ్గర యూరియా కేంద్రం కట్టుదిట్ట ఏర్పాట్లు చేసిన ఐజ సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాసరావు ఐపిఎస్ వారి ఆదేశానుసారం ఈ వీడియో కొరకు వచ్చిన రైతులకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా క్యూ పద్ధతులు పాటిస్తూ అందరికీ యూరియా అందే విధంగా చర్యలు చేపట్టాలని ఎలాంటి అవాంతరాళ్లు సంభవించకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నందున అన్ని విధాలుగా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. స్వయంగా సబ్ ఇన్స్పెక్టర్ అక్కడ ఉండి వారి సిబ్బందితో పర్యవేక్షించారు. వారి వెంట సిబ్బంది కానిస్టేబుల్స్ ఉన్నారు.

## కంసానిపల్లిలో డ్రై డే - దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రజలకు అవగాహన



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** కంసానిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని ఉప్పునుంతల మండల సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న ప్రకటనలో మాట్లాడుతూ, డ్రై డే కార్యక్రమం ప్రతి శుక్రవారం గ్రామాల్లో నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎంఎల్‌హెచ్‌పి రజినీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు ఇళ్లలో, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటి కంటైనర్లు, పాత టైర్లు, కూలర్లలోని నీటిని వారానికి ఒకరోజు ఖాళీచేసి శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే సీజనల్ వ్యాధులను నియంత్రించవచ్చని చెప్పారు. గ్రామంలో తిరుగుతూ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శైలజ, ఆశా వర్కర్లు సాలమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలని ఎమ్మెల్యేకు పిఆర్టియు వినతిపత్రం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** సిపిఎస్ రద్దు చేసి, దాని స్థానంలో ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్టియు) ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అచ్చంపేట శాసనసభ్యులు గౌ. చిక్కుడు వంశీకృష్ణ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఆర్టియు జిల్లా గౌరవ అధ్యక్షులు బిచ్యా నాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగులకు అన్యాయం చేస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానం (ఓపిఎస్) అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, రాష్ట్ర కార్యదర్శి అజ్మతుల్లా, రాష్ట్ర బాధ్యులు రాములు నాయక్, ఉప్పునుంతల మండల అధ్యక్షులు నర్సింహా రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమీర్ పాష, సభ్యులు లక్ష్మణ్, గోపి, శ్యామల గౌరి, కల్పన, రాజవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం తెలంగాణ రైతు సంఘం డిమాండ్




**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షాలు, అధిక వర్షాల కారణంగా పత్తి పంట తీవ్రంగా దెబ్బతిన్నది. పొలాల్లో ఒకటి రెండు అడుగుల మేరకు వర్షపు నీరు చేరి పంటలు జాలు పట్టి నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు సిపిఎం మరియు తెలంగాణ రైతు సంఘం బృందం కంసానిపల్లి గ్రామ శివారులోని పంట పొలాలను పరిశీలించింది. అనంతరం రైతాంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం మండల కార్యదర్శి చింతల నాగరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి మాచర్ల రామస్వామిలు మాట్లాడుతూ పంట నష్టాన్ని ప్రభుత్వాలు తక్షణమే అంచనా వేసి, రైతులకు ఎకరానికి 50 వేల పంట నష్టపరిహారం అందించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం, సిపిఎం నాయకులు కేతేపల్లి శ్రీనివాసులు, బయ్య లింగస్వామి, మాగాణి వెంకటేష్, మగాణి సైదులు, వెల్టూరి వెంకటేష్, మాచర్ల నిరంజన్, జరపటి కృష్ణయ్య, మగాణి భీమయ్య, ప్రశాంత్, అరవింద్, కలమండల రామస్వామి, రఘు, భయ్యా బుచ్చయ్యతో పాటు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా భగవేని నరసింహులు బాధ్యతలు స్వీకరణ.



**పెద్దకొత్తపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా భగవేని నరసింహులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు ఘన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నరసింహులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడం, ఫలితాల్లో మెరుగుదల సాధించడం, కళాశాల అభివృద్ధికి కృషి చేయడం ఆ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా సమష్టిగా ముందుకు ముందుకు సాగుతామన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని నరసింహులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబ యజమాని మరణిస్తే రూ.20 వేలు ఆర్థిక సహాయం

**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** కుటుంబంలో ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తి మరణించినప్పుడు వెనుకబడిన మహిళ కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఒక్కసారిగా రూ. 20,000 ఆర్థిక సహాయం అందుతుందని తాసిల్దార్ ప్రమీల తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల కుటుంబాధిపతి మరణించిన పక్షంలో ఈ పథకం వర్తిస్తుంది. మరణం 01-04-2017 తర్వాత జరిగి ఉండాలి. మరణ ధ్రువపత్రం తప్పనిసరిగా సమర్పించాలి. అదనంగా కుటుంబ వార్షిక ఆదాయం రూ. 60,000 లోపు ఉండాలి. అలాగే బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. అర్హులైన కుటుంబ సభ్యులు తమ దరఖాస్తులను తాసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

## విజయవంతంగా మండలస్థాయి టిఎల్ఎం మేళా



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో శుక్రవారం కోడేరు మండల వనరుల కేంద్రంలో మండల స్థాయి ఉపాధ్యాయుల టి ఎల్ ఎం మేళా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలో ప్రతి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఉపాధ్యాయులు బోధనోపకరణ సామాగ్రిని తీసుకొచ్చి మండల వనరుల కేంద్రంలో ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమం మండల విద్యాధికారి భాస్కర్ శర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో శ్రవణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవేందర్, రాజాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీశైలం, కొండ్రావ్ పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్, ఎం జె పి పాఠశాల ఉపాధ్యాయిని పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన పాఠశాలలకు మెమంటో ఇచ్చి సత్కరించారు . ఈ కార్యక్రమం లో క్లాసుమేట్ క్లబ్ చైర్మన్ వాస రాఘవేందర్ , మండల ప్రాథమిక పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయు లు మరియు ఎం ఆర్ సి స్టాఫ్ సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం



**కోడేరు, మేజర్ న్యూస్:** మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవేణి నరసింహులు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పై అవగాహన కల్పించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు. క్రీడలవల్ల దేహదారుఢ్యం పెరుగు తుందని, జీవితకాలంలో మంచి ఆలోచనలకు నాంది పలుకుతుందని, శరీరంలో మంచి ఆలోచనలు కల్పించే హార్మోన్స్ ను ప్రభావితం చేస్తుందని కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు అన్నారు. తర్వాత విద్యార్థులకు సాయంత్రం వేళల్లో క్రీడలు నిర్వహించారు.

## యువత రక్తదానంలో ముందుండాలి -జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశిటీక్యాల వార్డు యువత ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "రక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యున్నతమైన సేవ. ఒక్క రక్తపు బిందువు మరొకరి ప్రాణాన్ని రక్షిస్తుంది. ముఖ్యంగా యువత రక్తదానంలో ముందుండడం సమాజానికి ఒక మంచి సందేశం. ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుగుతూ ఉంటే రక్తం అవసరమయ్యే రోగులకు తక్షణం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి కనీసం సంవత్సరంలో రెండు సార్లు రక్తదానం చేయడం సమాజానికి మేలుకలిగించే పని," అని అన్నారు. అలాగే, యువత సేవా భావంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, సభ్యులు కృష్ణ రావు,శ్రీనివాసులు, స్థానిక యువత కల్యాణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ లో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అనంతరము హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా పి ఈ టి వీరయ్యను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి, ప్రధానోపాధ్యాయురాలు సుహార శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**కోయిల్ కొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీ లోని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు తెలుగు పాటలు బోధించే ఉపాధ్యాయులకు యాదగిరి గౌడ్, రాఘవేంద్ర వెంకటేశ్వరమ్మలను శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేశభాషలందు తెలుగు పవిత్రమైనదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సుహార, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలను కాపాడడానికి పోలీసులు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా ఎస్పీ డి. జానకి




**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** సమాజంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను కాపాడడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. వార్షిక తనిఖీలలో భాగంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి అడ్డాకుల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులందరికీ సమానంగా సేవలందించాలని, ఇసుక అక్రమ రవాణా, ఇతర అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, అడ్డాకుల, మూసాపేట ఎస్సైలు శ్రీనివాసులు, వేణు ఏఎస్సైలు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య రెడ్డికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కొత్తలాబాద్ గ్రామపంచాయతీకి చెందిన సత్య రెడ్డి కి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి నివాళులర్పించారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డిని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణయ్య, రాజేంద్రప్రసాద్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి ,శ్రీనివాసరెడ్డి ,మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం తప్పని తిప్పలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** యూరియా కోసం అన్నదాతలకు తిప్పలు తప్పడం లేదు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా వరి, ప్రతి, మొక్కజొన్న పంటలకు యూరియా అవసరము ఉన్నందున, ప్రతిరోజు అన్నదాతలు మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద బారులు తీరి నిలబడుతున్నారు. శుక్రవారం సింగిల్ విండో కార్యాలయానికి ఉదయం 9గంటలకే రైతులు చేరుకొని యూరియాకై ఎదురుచూస్తుండగా, సాయంత్రం 4గంటలకు రెండు లారీలల్లో 600బస్తాల యూరియా సింగిల్ విండో కార్యాలయానికి రావడం జరిగింది. కాగా ఈ యూరియాను శనివారం రైతులకు పంపిణీ చేస్తామని సింగిల్ విండో కార్యదర్శి హన్మంతు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రైతులు నిరాశతో వెనుదిరిగారు.

సూర్య
www.suryaa.com
శనివారం
30 ఆగష్టు 2025

## గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



**గద్వాల్ మేజర్ న్యూస్ :** వినాయక చవితి మూడో రోజు శుక్రవారం నుండి గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, శుక్రవారం నది అగ్రహారం దగ్గర కృష్ణ నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశంను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన భద్రత చర్యలను, పోలీస్ బందోబస్తు గురించి గద్వాల్ సర్కిల్ ఆఫీసర్ శ్రీనుని, గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ ని ఆదేశించడమైంది. క్రేన్స్ ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని పరిశీలించారు. నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు. నదిలో నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి అని ఎస్పీ తెలిపారు. నదిలో నీటి ప్రవాహం ఎంతవరకు రావచ్చు, ప్రస్తుత నీటి మట్టం, వారు ఎలాంటి ఏర్పట్లు చేశారని తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాన్ని కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని గద్వాల్ సి.ఐకి ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ సిఐ శ్రీను, గద్వాల్ ఎస్సై కళ్యాణ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కును గద్వాల మండలం సంగాల గ్రామానికి చెందిన సుజాతకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల జిల్లా ఇంచార్జీ సరిత 60వేల రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల వెంకటస్వామి గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, టీఎన్ఆర్ జగదీష్, దొడర్‌పల్లి గోపాల్‌వర్మ, సంగాల రామకృష్ణ, సిక్కిల మల్లకల్, రాముడు, ఎల్కూర్ నర్సిములు, వెంకటన్న, దడవాయి నర్సిములు, జమ్మన్న, తదితరులు ఉన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలతో మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎలాంటి సమస్యలైనా అధిగమిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో పనులను వేగవంతం చేసే విధంగా గ్రామ కార్యదర్శులు చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ పనులను ప్రారంభించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు అందించాలని అధికారులను సూచించారు. గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాని లబ్ధిదారుల పేర్లను వెంటనే లాగిన్ నుండి తొలగించాలన్నారు. ప్రతివారం నిర్వహించే సమీక్షల్లో పురోగతి సాధించాలని, పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి ఈ కాశీనాథ్, డిపిఓ నాగేంద్ర, ఎల్ డి ఎం శ్రీనివాసరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పి కార్యాలయంలో అన్నదానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం దగ్గర శుక్రవారం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ యోగే ష్ గౌతమ్ పూజా కార్య క్రమం నిర్వహించి అనంతరం విగ్రహం దగ్గర పోలీసులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించా రు. జిల్లాలో ఏక్కడ ఎలాంటి సమస్యలున్నా వెంట నే సంబంధిత పోలీసులకు లేదా డయల్100 కి, 24 గంటలు పోలీస్ కంట్రోల్ రూమ్ 871 2670399 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, సిఐ శివ శంకర్,ఆర్ ఐ నరసింహ, ఎస్సై లు వెంకటేశ్వర్లు, నరేష్,ఆర్మూడ్ రిజర్వ్ పోలీస్,ఎస్ బి,డి పి ఓ స్టాఫ్, హెూం గర్డ్స్ సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ రెండో తేదీన ఓటర్ల తుది జాబితా : కలెక్టర్

**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లాలోని 460 గ్రామ పంచాయతీల వారిగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితాను సిద్ధం చేసి 4102 వార్డుల వారీగా గురువారం ప్రచురించడం జరిగిందని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ను కలెక్టర్ వివరిస్తూ ఈనెల 29న జిల్లా స్థాయి రాజకీయ పార్టీ నేతలతో భేటీ, 30న మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో %వీణాా%ల భేటీ, ఈనెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటి నుంచి 31వ తేదీ వరకు అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలన్నారు. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని ప్రతి ఓటర్ తన ఓటు హక్కును జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102 వార్డులు, 4102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు, 3,24316 మంది మహిళా ఓటర్లు, 11 మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ సందర్భంగా తెలిపారు.

## తుది ఓటరు జాబితాకు రాజకీయ పార్టీలు సహకరించాలి - కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఓటరు ముసాయిదా నుపటిధీలించి తుది ఓటరు జాబితా రూప కల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీ లు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాలను ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, అభ్యంత రాల పరిష్కారం అనంతరం వచ్చే నెల 2 న వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటో తో కూడిన తుది ఓటరు జాబి తాను వెల్లడిస్తా మని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలి పారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశా నికి స్థానిక సంస్థల జిల్లా అద నపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీ గా ముసాయిదా ఓటర్ల జాబి తాను అనుసరించి ఓటర్లు, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యం తరాలు ఉన్నా ఈ నెల 30 వరకు స్వీకరించడం జరుగు తుందని, 31న డీ పీ వో ఆధ్వర్యంలో అభ్యంతరాల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. అనంతరం సెప్టెం బర్ 2 న తుది ఓటరు జాబి తాను విడుదల చేస్తామని తెలిపారు. జిల్లాలోనిధన్వాడ, మరికల్, ఊట్కూర్ మండ లాలలో 650 మంది ఓటర్ల కు మించి ఉన్న పోలింగ్ కేంద్రాలు 8 ఉన్నాయని, అభ్యంతరాల స్వీకరణ తర్వా త ఆయా పోలింగ్ కేంద్రాల పై తుది నిర్ణయం తీసుకుందా మని సమావేశంలో నిర్ణయిం చారు.ఈ నెల 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ తెలిపా రు. వచ్చిన అభ్యంతరాలను ఈ నెల 31 న పరిష్కరించి తుది ఓటరు జాబితా విడుద ల చేస్తామని ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరిం చాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నగర అధ్యక్షుడు పోషల్ వినోద్, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు సలీం, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుదర్శన్ రెడ్డి, నగర అధ్యక్షుడు సాగర్, టిడిపి నాయకుడు రాఘవ చౌదరి పాల్గొన్నారు.

## హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

### - ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఊట్కూర్ మండల కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ బాలికలు, జడ్పీహెచ్ఎస్ బాలుర మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాధవి మాట్లాడుతూ %-% "ధ్యాన్‌చంద్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో అత్యున్నత స్థాయిలో రాణించేలా కృషి చేయాలి. క్రీడలతో ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో పాటు అన్ని రంగాల్లో రాణించే అవకాశం లభిస్తుంది" అని పేర్కొన్నారు. చిన్ననాటి నుంచే విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దొబ్బలి హనుమంతు మాట్లాడుతూ %-% "ధ్యాన్‌చంద్ వరుసగా మూడు ఒలింపిక్స్‌లో భారత్‌కు బంగారు పతకాలు సాధించారు. ఆయన అద్భుత ప్రతిభ జర్మనీ నియంత హిట్లర్‌ను సైతం ఆశ్చర్యపరిచింది. మైదానంలో ధ్యాన్‌చంద్ ఉన్నాడంటే ప్రత్యర్థులు ఆశలు వదులుకునేవారు. అందుకే ఆయనకు 'హాకీ మాంత్రికుడు' అనే బిరుదు లభించింది" అని గుర్తు చేశారు. కార్యక్రమంలో భరత్ అడ్వకేట్, సీనియర్ క్రీడాకారుడు జగదీష్ గౌడ్, జిహెచ్ఎం కుసుమ, లయన్స్ క్లబ్ సభ్యులు జనార్దన్ రెడ్డి, శంకర్ టీచర్, వసంత్ ,పీడీ పారిజాత, అశోక్ బాబు, ఉపాధ్యాయులు మురళీధర్, రాములు, మహేశ్, వెంకటేష్, గణప, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## పేటలో డాగ్ స్కాడ్, బాంబు స్కాడ్ పోలీసు బృందాల తనిఖీలు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నారా యణపేట జిల్లా కేంద్రంలో ముందస్తు భద్రత చర్యలను మరింత కట్టుదిట్టం చేయడా నికి, ప్రజలు సురక్షితంగా ఉత్సావాలు జరుపుకోవాలనే ఉద్దేశంతో, పట్టణంలోని ప్రార్థన మందిరాల వద్ద, వినాయక మండపాల వద్ద, ప్రధాన చౌరస్తాలలో శుక్రవా రం డాగ్ స్కాడ్, బాంబు స్కోడ్ పోలీసు బృందము తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్ర తా చర్యల్లో భాగంగా ఈ తని ఖీలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.గణేష్ ఉత్సవాలను ప్రజలు ఆనం దంగా జరుపుకో వాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే లోకల్ పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని ప్రజలను కోరా రు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సహకారంతోనే సురక్షితమైన గణేష్ ఉత్సవాలను విజయ వంతంగా నిర్వహించగ లమని ఎస్పీ తెలిపారు.

## 93 మంది విద్యార్థులకు ఒకే టీచర్ రా ..?



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** పెబ్బేర్ మున్సిపల్ కేంద్రంలో చెంచువాడ లోని ప్రాథమిక పాఠశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెబ్బేరు శాఖ ఆధ్వర్యంలో పాఠశాలను నగర కార్యదర్శి శివ సందర్శించడం జరిగింది. శివ మాట్లాడుతూచెంచులవాడలోని పాఠశాలలో 93 మంది విద్యార్థులకు కేవలం ఒకే ఉపాధ్యాయుడు బోధించడం వలన విద్యా ప్రమాణాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. ఐదు తరగతులకు రెండు మాత్రమే క్లాస్‌రూములు ఉండడంతో ఒకే టీచర్ పాఠాలు చెప్పడంలో సమస్యలు ఎదురవుతున్నాయి. కొంతమంది విద్యార్థులను రేకుల షెడ్ కింద కూర్చోబెట్టి చదువు చెప్పడం అనేది ప్రభుత్వానికి, అధికారులకు సిగ్గుపడాల్సిన విషయం. అలాగే మరుగుదొడ్లు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యలను పలుమార్లు విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ పరిష్కారం కాని పరిస్థితి సిగ్గుచేటు అని అన్నారు. బడిబాట పథకం వల్ల విద్యార్థుల సంఖ్య పెరిగింది. గతంలో ఈ పాఠశాలలో కేవలం 40 మంది మాత్రమే ఉండగా, ప్రస్తుతం 93 మంది విద్యార్థులు చదువుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ఉపాధ్యాయుల నియామకం, లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. క్లాస్ రూముల నిర్మాణం, మరుగుదొడ్ల లేక సమస్యలను పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలలో ఈ దయనీయ స్థితి ఉంటే విద్యార్థులు ఎలా ప్రభుత్వ పాఠశాలలో చేరుతారు. ఎలా చదువుకుంటారు వారి భవిష్యత్తు ఏమవుతుంది అని ఏబీవీపీ ప్రశ్నిస్తోంది. ఏబీవీపీ డిమాండ్ వెంటనే విద్యార్థుల సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలి. పాఠశాల పక్కన కొత్త భవనం నిర్మించాలి. తక్షణమే సరైన మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలి. లేదంటే రానున్న రోజుల్లో ఏబీవీపీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది అని హెచ్చరికలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకుమార్, ఓంకార్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా భగవాన్ బలరామ జయంతి




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం ఆరాటపడిన భగవాన్ బలరాముడు నీ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి ఆర్ ఎస్ ఎస్ ప్రముఖులు మదన్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవా రంభగవాన్ బలరామ జయం తి వేడుకలను నారాయణ పేట జిల్లా కేంద్రంలో భారతీ య కిసాన్ సంఘ్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఆనాడే భగవాన్ బలరాముడు రైతుల పక్షాన నిలిచి అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. మహనీయుల అడుగుజాడల్లో నడవాలని కోరారు. అంతకుముందు వారిని నిర్వాహకులు శాలు వలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ పట్టణ అధ్యక్షులు ఆకుల వెంకటప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ప్రభు మిస్కిన్, ఉపాధ్యక్షులు శరణయ్య, బాలప్ప, విశ్వనాథ్ రెడ్డి, రంగారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, సల్ల వెంకటేష్, వై.సంతోష్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, శివరాజ్, కృష్ణయాదవ్, నాగురావు, అశోక్, చామకూర నగేష్, నర్సింహ, రాజప్ప గౌడ్, అధిక సంఖ్యలో రైతులు, కిసాన్ సంఘ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ నిర్వాసిత నేతల అక్రమ అరెస్టులు హేమమైన చర్య

### భూ నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలని గత 44 రోజులకు పైగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న సమస్యలను పరిష్కరించకుండా నేడు ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడడం హేయమైనా చర్య అని భూనిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు పుంజనూర్ ఆంజనేయులు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ విమర్శించారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేసి వారు మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజామునే పోలీసుల చేత ప్రభుత్వం అరెస్టులకు పాల్పడడం దారుణం అని అరెస్టు చేసి ధన్వాడ పోలీస్ స్టేషన్‌కు తరలించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందివ్వడంలో ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. అరెస్టు చేసి నిర్బంధించి ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే అది మరింత ఉవ్వెత్తున లేస్తదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితుల జిల్లా కార్యదర్శి కేశవులు శ్రీనివాస్ గౌడ్,, రాఘవేందర్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఉషన్ గౌడ్, కృష్ణ, రఘు, జిలాని, శ్రీనివాసులు, పూజారి సోమన్న, గొల్ల బాలయ్య, గజలప్ప తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మొక్కలు పంపిణీ



**మద్దూర్ మేజర్ న్యూస్:** మున్సిపాలిటీ పరిధిలోని రెనివట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఐశ్వర్య నేడు తన పుట్టినరోజు సందర్భంగా తనతో చదువుతున్న తొమ్మిదవ తరగతి విద్యార్థులకు పూల, పండ్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజునాయక్ ఉపాధ్యాయులు వీరయ్య, బాలరాజ్, బ్రహ్మయ్య, సాయి కుమార్, భాను ప్రకాష్, రాజేష్, సలాఉద్దీన్ విద్యార్థిని తల్లిదండ్రులు సావిత్రమ్మ, అంజిలప్పలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థిని ఐశ్వర్య తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు పంపిణీ చేయడం శుభపరిణామం అని ఇలా ప్రతి ఒక్క విద్యార్థి తమ పుట్టినరోజు గుర్తుగా తమ ఇంటి దగ్గర అయిన కానీ పొలం దగ్గరైన మొక్కలు నాటి వాటిని సంరంక్షించాలని, పుట్టినరోజు నాడు వృధా ఖర్చులకన్న మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు.

## భాష,క్రీడల ప్రోత్సాహకులకు ఘన సన్మానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలుగు భాష పరిరక్షకులు,క్రీడా ప్రోత్సాహకలను శుక్రవారం నారాయణపేటలో బాలసు బ్రహ్మణ్యం అభిమాన సంఘం అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలుగు భాష పరిరక్షకులు చిన్నయ్య,రామ్మోహన్ రావు,అథ్లెటిక్స్ ప్రోత్సాహక జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీనీ శాలువాలతో ఘనంగా సన్మానంచారు.

## జాతీయ క్రీడా దినోత్సవం

### - హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ జయంతి వేడుకలు




**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ దామరగిద్దలో విద్యార్థిని విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమానికి ముందు హాకీ మాంత్రికుడు ధ్యాన్చంద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం చేసి మిఠాయి పంపిణీ కార్యక్రమమును హై స్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కె సురేష్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్టాఫ్ సెక్రటరీ శంభు లింగం ,లక్ష్మీనారాయణ ,విజయకుమార్, శ్రీనయ్య, పిడి రత్నం ,పి ఇ టి రమేశ్ ,మరియు జి విజయలక్ష్మి ,రమాదేవి ,మంజుల ,సిద్దేశ్వరి ,అనురాధ ,శిరీషలు పాల్గొన్నారు.అనంతరము గెలుపొందిన విద్యార్తిని ,విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.

## భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జెడ్ పి ఎచ్ ఎస్ మొగల్ మడ్కా లో ఎచ్ఎం /ఎంఈఓ కృష్ణా రెడ్డి, ఉపాధ్యాయులు నవశ్రీ,బనదయ్య, శశిధర్,ప్రకాష్,మల్లిఖార్జున్, అంజిలయ్య, వేణుగోపాల్, భాగ్యమ్మ, అబ్దుల్ హై,బీరప్ప, అంజిలప్ప, కృష్ణకుమార్, సాయినాథ్, మరియు విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధ్యాన్ చంద్ భారత హాకీ క్రీడకు చేసిన సేవలను, ఒలింపిక్ క్రీడలలో బంగారు పథకాలు సాధించడంలో వారి కృషిని గురుంచి ఎంఈఓ కృష్ణారెడ్డి విద్యార్థులకు వివరించారు. తదనంతరం ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు క్రీడలు ఆడారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఆరోగ్య భద్రతను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని చెప్పారు.అందుకే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## లింగారెడ్డి పల్లిలో బలరామ జయంతి వేడుకలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో జిల్లా నాయకులు కావలి మొగులప్ప ఆధ్వర్యంలో భారతీయ కిసాన్ సంఘం తరపున బలరామ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఎన్. అశోక్, శ్రీహరి ,మహేష్ ,సాయిరాం ,కార్తీక్, మహిళ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహంపై ఎసిబి డీఎస్పీ బాలకృష్ణ తనిఖీలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సింగారం క్రాస్ రోడ్ సమీపాన ఉన్నటువంటి దామరగిద్ద బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహంపై శుక్రవారం ఉదయం 6 గంటలకు నుండి సాయంత్రం వరకు మహబూబ్ నగర్ ఎసిబి డిఎస్పీ బాలకృష్ణ తో పాటు ఇద్దరు ఇన్స్పెక్టర్ లు, సిబ్బంది ,దాడి చేసి రికార్డులు పరిశీలించారు అనంతరం ఎసిబి డిఎస్పీ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక తనిఖీలో భాగంగానే మేము హాస్టల్ లో పారిశుధ్యం ,విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా ? లేదా ?అదేవిధంగా హాస్టల్ సంభందించిన రికార్డులను పరిశీలిస్తున్నామని తెలిపారు ముఖ్యంగా విద్యార్థులకు కూర్చోవడానికి టేబుల్స్ కూడా లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని, హాస్టల్ కి సంబంధించి విద్యార్థులతో ముఖ ముఖి సమావేశం నిర్వహించమాన్నారు హాస్టల్ మెయింటెన్స్ పై తీవ్ర ఆసహనం వ్యక్తం చేశారు విద్యార్థుల అభిప్రాయాలు రికార్డు చేసుకొని ఇట్టి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు.

## జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంపును విజయవంతం చేద్దాం

### -టీయూడబ్ల్యుజే (ఐ జేయు) అధ్యక్షులు నారాయణ రెడ్డి

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** టీయూడబ్ల్యుజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలకు నిర్వహిస్తున్న ఈ ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రతి ఒక్కరి సహకారంతో విజయవంతం చేయాలని టియుడ బ్లుజే (ఐ జేయు )అధ్యక్షుడు నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా చరిత్రలో మొట్ట మొదటిసారిగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ నెల 30 శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నారాయణపేట పట్టణంలోని ఎస్. ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట, హైద్రాబాద్ యశోద ఆస్పత్రి (మలక్ పేట్) వైద్య బృందం సహకారంతో కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజి, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ విభాగాలతో పాటు బీపీ, షుగర్, ఈసిజీ, 2డి ఎకో తదితర వైద్య సేవలు అందించడం జరుగుతుంది. ఈ శిబిరానికి జిల్లా కలెక్టర్, ఎస్పీ, రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ హాజరై ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభిస్తారు. అలాగే జర్నలిస్టుల హెల్త్ కార్డు దరఖాస్తు కోసం యూజర్ నేమ్, పాస్వర్డ్ తో అటు హెల్త్ కార్డు సేవలు అందించే ఆసుపత్రుల వివరాలు తెలపడం జరుగుతుంది. జిల్లాలోని జర్నలిస్టులు అందరూ ఇట్టి గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

## టీబీ ముక్త్ భారత్ కార్యక్రమ నిర్వహణ



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సజనాపూర్ గ్రామం లో టీబీముక్త్ భారత్ కార్యక్రమం లో భాగంగా (ఐఎచ్పీ )ఇంటిగ్రేటెడ్ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.ఇట్టి క్యాంపు లో (120) మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో టీబీ లక్షణాలు ఉన్న( 25)మందికి ఛాతి ఎక్సరే తీయడం జరిగింది. (8)మందికి( కళ్ళే )పరీక్ష నమూనా తీసుకొని జిల్లా హాస్పిటల్ కు పంపించారు.అక్కడ క్షయ అని నిర్ధారణ జరిగితే ఉచితంగా చికత్స మందులు ఇవ్వడం జరుగుతుంది. అని వైద్యులు తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో సజనాపూర్ ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ డా . భరత్ సింహ రెడ్డి, వొత్తు గుండ్ల ఆమ్ సెంటర్ డా.సోహెల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సామజిక ఆరోగ్య అధికారి పి.నారాయణ, ఆరోగ్య కార్యకర్తలు ప్రమీల, అరుణ,రామలింగమ్మ, రాజేశ్వరి, శోభ దేవి, శ్రీనివాస్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్, కృష్ణ వేణి టీబీ సూపర్ వైజర్, ఆమ్ సెంటర్ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ లో చేరిన ముస్లిం నాయకులు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మాజీ ఎమెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ యువ మైనారిటీ సోదరులు మొహమ్మద్ అబ్దుల్ ఖదీర్, గులాం రసూల్ తాజ్, మొహమ్మద్ ఇమ్రాన్, అబ్దుల్ రహీం మాజీ శాసనసభ్యులు, జిల్లా అధ్యక్షులు ,యస్.రాజేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ, ముందున్న వారు కొత్తగా పార్టీలో చేరినవారు సమన్వయంతో పనిచేయాలన్నారు ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షులు, మైనారిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం కోసం రోడ్ల మరమ్మత్తు ప్రారంభం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** వినాయక నిమజ్జనం సందర్భంగా రోడ్ల మరమ్మత్తు పనులు ప్రారంభించేందుకు గణేష్ నగర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు శనివారం ఉదయం 9 గంటలకు ఊట్కూరు మండల కేంద్రంలోని స్థానిక చౌడేశ్వరి మాత ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమం జరగనుంది. కమిటీ అధ్యక్షులు అరవింద్, కార్యదర్శి లక్ష్మారెడ్డి, సభ్యులు ఎం. భాస్కర్, ప్రకాష్ రెడ్డి, దొబ్బిలి హనుమంతు, భరత్ అడ్వకేట్ మాట్లాడుతూ 'నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యగా రోడ్ల మరమ్మత్తు పనులను ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాం" అని తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం
30 ఆగష్టు 2025

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి అధిక ధరలకు అమ్మరాదు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని, అధిక ధరలకు యూరియా అమ్మారాదని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో యూరియా పంపిణీ, కృత్రిమ కొరత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుర్తి, వెల్దండ, చారకొండ, ఊరుకొండ మండలాల నాయకులు, తాలూకా, మండల స్థాయి అధికారులు, ఎరువుల డీలర్లు, దుకాణదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఎరువుల సమస్య లేకుండా చూడాలని, అవసరం ఉన్న రైతుకు తప్పనిసరిగా యూరియా సరఫరా చేయాలని సూచించారు, అదేవిధంగా అధిక ధరలకు యూరియా విక్రయించరాదని, అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు, ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ కుమార్, అశోక్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సంజీవ్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, వ్యవసాయ శాఖ డివిజన్ అధికారి కిరణ్ కుమార్, వ్యవసాయ మండల అధికారులు సురేష్, శోభ, సిఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, ఎరువుల డీలర్లు, దుకాణదారులు, తదితరులు ఉన్నారు.

## బాలగంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో భజన పోటీలు

**చిన్నచింతకుంట మేజర్న్యూస్ :** చిన్న చింతకుంట మండల కేంద్రంలోనీ బాలగంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో భజన పోటీలు సెప్టెంబర్ 1న సోమవారం ఉదయం 10 గంటలకు చిన్నచింతకుంట మండల కేంద్రంలోని బాల గంగాధర్ తిలక్ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ గణేశ ఉత్సవాల సందర్భంగా చేయు ప్రకటన ఏమి అనగా ఈ సంవత్సరం భద్రపద శుద్ధ చవితిన గణేష్ విగ్రహం ప్రతిష్టించుకున్నాం హిందూ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా వ్యాప్తంగా భజన మండలిలకు సామూహిక భజన పోటీల నిమిత్తం అందరికీ తెలియజేస్తున్నామని ఈ సామూహిక భజన పోటీలు నిర్వహించుచున్నాము తమందరు తమ తమ సామాగ్రితో ఈ యొక్క సామూహిక భజన పోటీల్లో పాల్గొనగారలని కోరుచున్నాము, ఈ పోటీలలో 1. బహుమతి ,2. బహుమతి,3. బహుమతి ,4 బహుమతి ఇవ్వబడుతుందని బాలగంగాధర్ తిలక్ యువజన సంఘం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, టిపిసిసి స్పోక్స్ పర్సన్ జహీర్ అక్తర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నీల్యా నాయక్ లు శుక్రవారం మహబూబ్ నగర్ ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ ను కలిసి వినతి పత్రము సమర్పించారు.అందుకు ముడా చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ యన్మన్ గండ్ల గ్రామ అభివృద్ధికి త్వరలోనే 50లక్షల నిధులను కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికీ జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఎస్సై కలిపిన వివరాలు ఊరుకొండ మండలం మాదారం గ్రామానికి చెందిన అల్లాడి రాజశేఖర్, అదేవిధంగా చారగొండ మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన గంటి రమేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు పడగా కల్వకుర్తి న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్లు తెలిపారు, న్యాయమూర్తి కావ్య అల్లాడి రాజశేఖర్ కు ఒకరోజు జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా, అదేవిధంగా గంటి రమేష్ కు రెండు రోజుల జైలు శిక్షతోపాటు 100 రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్సై తెలిపారు, మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## అడ్డాకల్ ఎం ఈ ఓ కురుమూర్తి కి ఘన సన్మానం



**పాలమూరు మేజర్న్యూస్:** అడ్డాకల్ ఎం ఈ ఓ వెలిశెట్టి కురుమూర్తి ని వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్,ప్రజా, కార్మిక సంఘాల నాయకులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం అడ్డాకల్ మండలం కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అడ్డాకల్ ఎం ఈ ఓ కురుమూర్తి ఉద్యోగ విరమణ సభలో పలువురు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అడ్డాకల్ మండల అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.ప్రారంభంలో పాఠశాల గేట్ నుండి ఎం ఈ ఓ కురుమూర్తికి విద్యార్థులు బ్యాండ్ మేళాతో స్వాగతం పలికారు. ముందుగా మహాత్మా జ్యోతి బా పూలే, బీ ఆర్.అంబేద్కర్, సావిత్రి బాయి పూలే చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయ, ప్రజా కార్మిక సంఘాల నాయకులు, రిటైర్డ్ జీ హెచ్ ఎం లు,కందూరు పాఠశాలతో పాటు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని కురుమూర్తి సేవల ను కొనియాడారు. కందూరు పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ మురళీధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్, సిఐటియు, తెలంగాణ రైతు సంఘం , జన విజ్ఞాన వేదిక, తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్స్ అసోసియేషన్, పిఆర్టియు టీఎస్, టీపీ యుఎస్,డిటిఎఫ్, బి టి ఎఫ్,టి టి యు, టి పి ఆర్ టి యు,టి ఎన్ యు ఎస్, డి టి ఎఫ్ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పూర్వ విద్యార్థులు,ఎం ఈ ఓ కురుమూర్తి గురువు రిటైర్డ్ ఉపాధ్యాయులు ఆర్. రాం రెడ్డి, కుటుంబ సభ్యులు,బంధువులు మిత్రులు పాల్గొన్నారు.

## 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా విద్యాబోధనలో కొత్త మార్గం చూపుతున్న ఐ సి ఎఫ్ ఏ ఐ బిజినెస్ స్కూల్



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అండ్ పీజీ అటానమస్ కళాశాలలో ఐసిఎఫ్ఏఐ బిజినెస్ స్కూల్ వారి సహకారంతో ఐక్యూఏసి వారు నిర్వహిస్తున్న 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా విద్యా బోధనలో మార్పులపై ఫ్యాకల్టీ నాలెడ్జ్ షేరింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి పీజీ కళాశాల ప్రిన్సిపాల్ పాలమూరు యూనివర్సిటి మాట్లాడుతూ విద్యా ద్వారానే సమాజంలో ఏదైనా మార్పు తీసుకు రాగలుగుతాం కాబట్టి విద్యను అందించే ఉపాధ్యాయుల బోధన నైపుణ్యాలను సంస్కరించినప్పుడు వారు విద్యార్థుల్లో సృజనాత్మకతను సృష్టించి వారి ఆలోచన విధానంలో మార్పు తీసుకు వచ్చినట్లయితే సమాజం లో మార్పు అలాగే దేశం అభివృద్ధి చెందుతుంది అంటూ 21వ శతాబ్దపు ఆవిష్కరణల ద్వారా అధ్యాపకులను మేల్కొల్పుతూ విద్యకు కొత్త మార్గం చూపుతున్న ఐబీఎస్ వారిని అభినందించడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 21వ శతాబ్దపు గ్లోబలైజేషన్, టెక్నాలజీ పరంగా విద్యా వ్యవస్థలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉందంటూ ఒకప్పుడు విద్యార్థుల్లో బట్టీపట్టే విధానం ఉండేది మనం పుస్తకాల్లో ఉన్నది మాత్రమే అందించే వాళ్ళం టీచర్ ఏది చెబితే అదే వినేవారు కానీ ఇప్పుడు మనం చెప్పిన దానికంటే ఎక్కువ విద్యార్థి టెక్నాలజీ ద్వారా నేర్చుకుంటున్నాడు కనుక మనం కూడా నూతన ఆవిష్కరణలను అందిపుచ్చుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే విధంగా తయారు కావాలని బోధనా సిబ్బందికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా విచ్చేసినటువంటి డాక్టర్ పి భాను శిరీష అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యా బోధన అభ్యసనలో పాటించాల్సిన టెక్నాలజీని ఏ విధంగా పెంపొందించుకోవాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏఐ టూల్స్ ను ప్రాక్టికల్గా ఆపరేట్ చేస్తూ అధ్యాపకుల్లో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, ఐ.క్యూ. ఏ.సి.కో ఆర్డినేటర్ డాక్టర్ జె. శ్రీదేవి, ఐ.బి.ఎస్. డిప్యూటి మేనేజర్. సురేష్ తాకసి, సీనియర్ మేనేజర్. జి.రామ్ నర్సింహ్మారెడ్డి, ఉషాలక్ష్మి, మధుసూధన్ శర్మ, డాక్టర్. హరిబాబు, డాక్టర్. లక్ష్మి నరసింహ్మారావు, వాసంతి, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల – 2025 నిర్వహణ పై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనదని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగాహన కల్పించారు. మండల స్థాయి లో నేడు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం (28.8.25) న ముసాయిదా వార్డ్ వారిగా ఓటర్లు జాబితా జాబితా గ్రామ పంచాయతీలు,మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగినదని, అట్టి జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వ తేదీ సాయంత్రం లోగా ఎం.పి.డి. ఓ కార్యాలయం లో లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2 న (తేది 02.09.225) వార్డ్ వారీగా తుది ఫోటో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థ సారథి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చెన్నపురావుపల్లి పాఠశాలను పరిశీలించిన బీజేపీ నాయకులు

**- పాఠశాల భవనం పెచ్చులూడి విద్యార్థులపై పడుతున్న పట్టించుకోరా? బిజెపి మండల అధ్యక్షుడు దేశమోని పరశురాముడు.**

**- మంత్రి జూపల్లి స్పందించి మండలంలోని శిథిలావస్థకు చేరిన పాఠశాలలను సందర్శించాలి.**



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండలంలోని చెన్నపురావుపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం బీజేపీ నాయకులు సందర్శించారు. పాఠశాల గదులు శిథిలావస్థలో ఉండడం, పైకప్పు పెచ్చులు ఊడిపడి విద్యార్థులపై పడటం వంటి సమస్యలను ప్రత్యక్షంగా వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతులు లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిరుపేదలు చదువుకునే పాఠశాల ఇలానే ఉంటుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ పరిస్థితి కొనసాగితే చాలా మంది పిల్లలు చదువు మానేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి : ప్రిన్సిపల్ యామిని



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** విద్యార్థినీలు చిన్ననాటి నుండే క్రీడలపై మక్కువ పెంచుకోవాలని కల్వకుర్తి మహాత్మ జ్యోతిరావు భా పూలే గురుకుల కళాశాల ప్రిన్సిపల్ యామిని తెలిపారు. హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మహాత్మ జ్యోతి భా పూలే గురుకుల కళాశాల విద్యార్థినీలకు 3 కె రన్ పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. యామిని, పీడీ బాలశ్రీ, లాలమ్మా, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ పరుగుపందెలో గెలుపొందిన మొదటి విజేత, మానస ఎంపీసీ మొదటి సంవత్సరం 2500 రూపాయలు, రెండవ విజేత జ్ఞానేశ్వరి ఎంపీసీ ద్వీతీయ సంవత్సరం 1500 రూపాయలు, తృతీయ విజేత శ్వేతా ఎంపీసీ ద్వీతీయ సంవత్సరం 1000 రూపాయలు బహుమతులు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ యామిని మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధ్రుడత్వం పెంపొందుతాయని, విద్యార్థినిలు క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ప్రిన్సిపల్ యామిని పిలుపునిచ్చారు. క్రీడాకారులు గెల్పోటములు సమానంగా స్వీకరించాలని సూచించారు, ప్రతి విద్యార్థిని చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని ప్రిన్సిపల్ యామిని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఫుట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించడం. ఈ కార్యక్రమంలో ఫుట్బాల్ కోచ్ రాములును సన్మానించడం జరిగింది.అదే విధంగా వారం రోజుల క్రితం జరిగిన ఎఫ్ ఐ ఎఫ్ ఏ జాతీయ ఫుట్ బాల్ (సబ్ జూనియర్స్ ) టోర్నమెంట్లో మొట్టమొదటిసారిగా తెలంగాణ జట్టు సెమీఫైనల్ వరకు వెళ్లడం జరిగింది. ఆ టోర్నీలో తెలంగాణ రాష్ట్ర జట్టులో మన కల్వకుర్తి ప్రాంత క్రీడాకారులు ఆనంద వర్షిణి, అక్షర, ద్యానంజలి, కీర్తి, రిత్విక లను ఫుట్ బాల్ అసోసియేషన్ తరపున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మేకల రాజేందర్, ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్, సీనియర్ కోచ్ నవీన్, ఉపాధ్యక్షులు చందు, అమీర్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## మహిళలపై వేధింపుల నివారణకు షీ టీం అవగాహన

### ఆడపిల్లల భద్రత కోసం షీ టీం పనిచేస్తుంది. ఏఎస్ఐ విజయలక్ష్మి



**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బగవేణి నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో విద్యార్థినీ,విద్యార్థులకు ఆడపిల్లల భద్రతపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రజిత, ఏఎస్సై విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళల పట్ల అసభ్య ప్రవర్తన, వెకిలి చేష్టలు, మాయమాటలతో మోసగించడం వంటి సందర్భాల్లో తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. చట్టపరంగా తీసుకునే చర్యల పై అవగాహన కలిగి ఉండాలని వివరించారు. ఏ హెచ్ టి యు సభ్యుడు శ్రీనివాస శర్మ బాలబాలికల అక్రమ రవాణా, వేధింపులు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. షీ టీం సభ్యుడు వెంకటయ్య అమ్మాయిలను కిడ్నాప్ చేసే ఘటనలు, వాటిపై తీసుకునే చట్టపరమైన చర్యలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు రమేష్, విజయ్, అల్తాఫ్, శివశంకర్, కురుమయ్య, యాదయ్య, సౌజన్య, శివలీలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ప్రమీల కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల ప్రబారి మండికారి బాలాజీ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని వంతెనలు నిర్మించి రాకపోకలు సక్రమంగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైతులకు ఎరువుల కొరత లేకుండా, ముఖ్యంగా యూరియాను తక్షణమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అఖిల్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మొగిలి అంజి, మొగిలి చందు, బీజేపీ నాయకులు సురేందర్ రెడ్డి, కొండల్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ రెడ్డి పల్లి లో కుక్కల బెడత నివారించాలి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలో రా%శీ%రెడ్డి పల్లి గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు. చాలా కాల%శీ%గా కుక్కల బెడదతో పలు అగచాట్లకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంట కుక్కలు చిన్నారులు, వృద్ధులు, తదితరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి, ఇంటి నుంచి బయటకు రావాలంటేనే కుక్కల బారిన పడుతున్నామని, ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడంలేదని వారు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా కుక్కల బెడదను నివారించాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నాయని చెప్తున్నారు.

## నేడు వినియోగదారులకు అవగాహన సదస్సు

### - ఇక్ఫై, నేనుసైతం, కన్స్యూమర్ కమిషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వినియోగదారుల హక్కులు, రక్షణపై శనివారం పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో గల టీఎన్జీవోస్ సమావేశ మందిరంలో అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్, మహబూబ్‌నగర్, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్ కు చెందిన ఇక్ఫై న్యాయ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ మహబూబ్ నగర్ అధ్యక్షులు ఎం. అనురాధ, అతిథిగా సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నారు. శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ సదస్సు కొనసాగుతుందని, జిల్లాలోని వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని సామాజిక కార్యకర్త దిడ్డీ ప్రవీణ్ కుమార్ కోరారు.

## బాధిత కుటుంబానికి 5 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న వీరంపల్లి గ్రామపంచాయతీకి చెందిన పసుల ఉషన్న కొన్నిరోజుల క్రితం విద్యుత్ షాక్తో మరణించడంతో ఆయన కుటుంబానికి ప్రభుత్వం నుంచి వచ్చిన 5 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యమని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరంపల్లి వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, రాజు, చిన్న రెడ్డి ,పసుల ఆంజనేయులు ,చింతల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.

### మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మున్సిపాలిటీ లోని ఏడవ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, నాయకులు సంతు యాదవ్, చెన్నకేశవులు, సుభాని, రావుల శ్రీనివాసులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలి.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద నుంచి మాధారం బీటీ రోడ్డు గుంతలమయంగా మారిందని వెంటనే మరమ్మతులు చేపట్టాలని లంబాడీల ఐక్యవేదిక యూత్ ఇంచార్జ్ వినోద్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం లంబాడీల ఐక్యవేదిక నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా వినోద్ నాయక్ మాట్లాడుతూ.. కల్వకుర్తి నుంచి పలు గ్రామాలు వెళ్లేందుకు ఈ రోడ్డే ప్రధానమని, గత కొన్నేళ్లగా మరమ్మతులు చేయకపోవడంతో గుంతలు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్నారు. గత వారం రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని వాహనాలు వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రతినిధులు చొరవ తీసుకొని రోడ్డును వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. కృష్ణారెడ్డి, బాలరాజు, మోహన్ నాయక్ తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లిలో క్రీడా దినోత్సవం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లిమండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం మేజర్ ధ్యాన్ చంద్ జయంతి పురస్కరించుకొని క్రీడా దినోత్సవం నిర్వహించారు, బాల బాలికలకు ఖో, ఖో, కబడ్డీ పోటీలు నిర్వహించి విజేత విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు, ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి అవగాహన చేశారు, పిటిభాస్కర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గుప్తనిధుల పేరుతో మోసం. హత్యగా దారుణం.

### పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో నిందితులను ప్రదర్శించిన పోలీసులు

**పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్:** గుప్తనిధుల పేరుతో డబ్బులు తీసుకున్న వివాదం దారుణ హత్యకు దారితీసింది. మిస్సింగ్ కేసుగా ప్రారంభమైన ఈ ఘటనను పోలీసులు ఛేదించి, అది హత్య అని బయటపెట్టారు. నాగర్‌కర్నూల్ ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ పర్యవేక్షణలో, డీఎస్పీ శ్రీనివాసులు సూచనల మేరకు, కొల్లాపూర్ సీఐ మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు చాకచక్యంగా నిందితులను పట్టుకున్నారు. జడ్చర్లకు చెందిన రంగస్వామి, ఏదుల పులందర్ గౌడ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. గుప్తనిధులు వెలికితీస్తామని నమ్మించి రూ.5 లక్షలు తీసుకున్న పులందర్, మరిన్ని డబ్బులు డిమాండ్ చేశాడు. ఈ బెదిరింపులు భయపెట్టడంతో పులందర్ గౌడ్ తన సహచరులతో కలిసి రంగస్వామిని హత్య చేశాడు. జూలై 29న చికెన్‌లో మత్తుపదార్థం కలిపి రంగస్వామిని మత్తెక్కించి, మామిడి తోటకు తీసుకెళ్లి మట్టిలో పూడ్చిపెట్టారు. రంగస్వామి అదృశ్యమైనట్లు ఆగస్టు 4న భార్య ఫిర్యాదు చేయడంతో, పోలీసులు కాల్ డేటా ఆధారంగా విచారణ జరిపి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరం ఒప్పుకున్నారు. ఈ కేసులో మొత్తం ఏడుగురిపై కేసు నమోదు చేసి, ఆరుగురిని అరెస్ట్ చేశారు. మరో నిందితుడు రమేష్ పరారీలో ఉన్నాడు. నిందితుల వద్ద నుంచి ఆరు మొబైల్ ఫోన్లు, ఒక తుఫాన్ వాహనం, రెండు గడ్డపారలు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం పెద్దకొత్తపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఈ వివరాలను పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఎస్పీ శ్రీనివాసులు కొల్లాపూర్ సిఐ మహేష్ పెద్దకొత్తపల్లి ఎస్ఐ వి సతీష్, కోడేరు ఎస్సై, పోలీసులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోనే వనపర్తి నెంబర్ వన్ శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి



**పెబ్బేర్ మెజర్ న్యూస్ :** సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లో వనపర్తి జిల్లానే నెంబర్ 1 నిలిచిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపూర్ ఉమ్మడి మండలంలోని 57 మందికి రూ. 57,06,612విలువైన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు, 38 మందికి రూ.9,81,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పెబ్బేరు ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పంపిణీ చేశారు. రానున్న మరో 15 ఏళ్ల తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఎమ్మెల్యే చెప్పారు.

## చిన్న కుంట అలుగును సందర్శించిన సిపిఎం పార్టీ నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని మర్రికుంట దగ్గర చిన్న కుంట అలుగు ను సిపిఎం పార్టీ వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు ఈ సందర్భంగా పరమేశ్వర ఆచారి మాట్లాడుతూ మర్రికుంట దగ్గర ఉండే చిన్న కుంట అలుగు వచ్చి ఇళ్ల మధ్యలో నీరు నిలిచి ఇళ్లకు పోవడానికి చాలా ఇబ్బందికరంగ ఉన్నందున వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ యొక్క కుంట కు సంబంధించి నక్ష కాలువ ప్రకారంగా కాలువ తీసి రాజనగరం చెరువులో నీరు వెళ్లే విధంగా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇక్కడ ప్రధానంగా నివసించే వారికి ఇళ్లకు వెళ్లడానికి దారి లేక దోమలుఎక్కువై కొందరు ఇల్లు విడిచి వేరే దగ్గరికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడినది వనపర్తి మున్సిపల్ వారు 100 రోజుల కార్యక్రమాన్ని చేస్తున్నారు కానీ ఇక్కడ ఉండే వారి ఇబ్బందులు గుర్తించి ఇళ్ల మధ్యలో ఉండే పిచ్చి మొక్కలను తొలగించి దోమల బెడద లేకుండా చూడాలని గౌరవ ఎమ్మెల్యే గారు దీనిపైన స్పందించి పరిష్కరించాలని వనపర్తి పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్,ఏ లక్ష్మి గారు టౌన్ కార్యదర్శి పరమేశ్వరాచారి టౌన్ కమిటీ సభ్యులు గంధం గట్టయ్య జి బాలస్వామి డి కురుమయ్య పాల్గొన్నారు.

## మహాధర్నా పోస్టర్ని ఆవిష్కరించిన ఉపాధ్యాయులు, సిపిఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల విద్యాధికారి బాల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ శుక్రవారం మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం లో ఉపాధ్యాయుల మహా ధర్నా పోస్టర్ని ఆవిష్కరించారు. ప్రస్తుతం ఉన్న సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మండల శాఖ అధ్యక్షులు గోపాల్ డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 1న నిర్వహించే మహాధర్నాను ప్రతి ఉద్యోగి, సంఘాలకు అతీతంగా సిపిఎస్ ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## సూర్య కథనానికి స్పందన - కుమ్మరి కుంటను సర్వే చేసిన అధికారులు





**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని కల్వకుర్తి, నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి గ్రీన్క్ పార్కు వెంచర్ ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 755 లో గల కుమ్మరి కుంటపై "కబ్జాకు గురైన కుమ్మరి కుంట"అనే కథనం ఈనెల 22న సూర్య దినపత్రికలో రావడంతో రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించారు, గురువారం రెవిన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు కుమ్మరి కుంటను సర్వే చేయించారు. కుమ్మరి కుంటలో పది అడుగుల ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణం చేయడం జరిగిందని అధికారులు గుర్తించారు, ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌లో నిర్మాణం చేసిన సదర్ వ్యక్తికి ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీచేస్తారని, వారం రోజుల్లో అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తామని తహసిల్దార్ ఇబ్రహీం శుక్రవారం తెలిపారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన, కబ్జా చేసిన చర్యలు తప్పవని తహసిల్దార్ ఇబ్రహీం హెచ్చరించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన మంత్రి



**చిన్నంబావి మేజర్ న్యూస్:** చిన్నంబావి మండలం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శిం చిన రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు. శుక్రవారం వనపర్తి జిల్లా చిన్నంబావి మండలాల పర్యటన సందర్భంగా మధ్యాహ్నం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మాత్తుగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడిన మంత్రి వర్షం పడిన ప్రతిసారీ పాఠశాల భవనం కురుస్తుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్తగా మంజూరు అయి నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారని ఉపాధ్యాయులు, విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాల నిర్మాణానికి 96 లక్షలు మంజూరు చేస్తే గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి కొత్తగా టెండర్ పిలవాలని పంచాయతీ రాజ్ ఎస్. ఈ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. రేపే కొత్తగా టెండరు పిలిచి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. ఇప్పటికే మంజూరు అయిన 96 లక్షల నిధులను అదనంగా మరో 50 లక్షల రూపాయలు ఇప్పుడే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు అన్ని మౌలిక వసతులతో నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు మంత్రి వెంట ఉన్నారు.

## యూరియ సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఐడీఓసీ సమావేశం హాల్ అందు భారత ప్రభుత్వము రూపొందించిన డిజిటల్ యాప్ ద్వారా పంట కోత ప్రయోగాలను నిర్వహించే విధానంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజిటల్ యాప్ ద్వారా పంట కోత ప్రయోగాలను సరిగా నిర్వహించడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి ప్రాథమిక కార్యకర్త (ఎంపిఎస్ఓలు, ఎ.ఈ.ఓలు) వారికి కేటాయించిన గ్రామాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా పంట కోత ప్రయోగాలను నిర్వహించి, ఫలితాలను యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా డిజిటల్ క్రాప్ బుకింగ్ సౌకర్యం ద్వారా రైతుల అవసరాలను తీర్చడం, ప్రతి గ్రామంలో అవసరమైన యూరియ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి యోగానంద్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్,సహాయ వ్యవసాయ అధికారి సంగీత లక్ష్మి ,ఉప గణాంక అధికారులు నాగార్జునుడు, హరికృష్ణ, హైమవతి, మండల వ్యవసాయ అధికారులు, మండల ప్రణాళిక అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, పాల్గొన్నారు.

# జనంపల్లి బస్తీమే సవాల్

- పోటీలో చేస్తవో.. తప్పుకుంటావో తేల్చుకో చూద్దాం అంటూ సవాల్
- డబుల్ బెడ్రూంలలో అనర్హులను ఉండనివ్వం
- డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా బీఆర్ఎస్ నేతలు అనర్హులకు అమ్ముకున్నారు
- అసమర్థుడనే బిరుదు లక్ష్మారెడ్డికే సరిపోతుంది
- వయసులో నా కంటే పెద్దవాడని ఇప్పటికీ గౌరవిస్తున్నా
- ముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజమే
- ఎవరితోనైనా ముందుండి పోరాడుతా..కార్యకర్తలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేయడం నాకు రాదు.
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ
- జడ్చర్లలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ



**మహబూబ్ నగర్ ( జడ్చర్ల) మేజర్ న్యూస్:** వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తావో.. తప్పుకుంటావో.. రెండింటిలో ఏదో ఒకటి తేల్చుకో చూద్దాం. లేదంటే నీ వేంటే ఉన్నారు నిన్ను పోటీ నుండి తప్పించడానికి అంటూ మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి బస్తీమే సవాల్ అంటూ నేరుగా విసిరారు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి. శుక్రవారం జడ్చర్ల పట్టణంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అయన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఇటీవల చేసిన పలు ఆరోపణలకు నేరుగా సమాధా నం చెప్పకనే చెప్పి, పొలిటికల్ వార్ రగిలించారు.మంత్రిగా పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నీవు జడ్చర్లను అభివృద్ధిలో భ్రష్టు పట్టించావు అంటూ విమర్శించారు. వంద పడకల అస్పత్రి వద్దనీ అక్క, మేనల్లు డు చేసిన భూ బాగోతం గుర్చి మాట్లాడితే, నీవేమో మా అమ్మ గురించి మాట్లాడుతావు మా అమ్మ ఎక్కడకూడ అసైన్‌భూములు కొనలేదు. కొంటే చూపించాలని డిమాండ్ చేశారు. అస్పత్రి వద్దఉన్న అసైన్ భూమికి సమబంధించి ఎన్ఓసీ చూపించాలని అడిగిన ప్రశ్నకు లక్ష్మారెడ్డి బదు లివ్వ కపోవడంలోని ఆంతర్యం ఏమిటని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో రూ. రెండు లక్షలు తీసుకొని స్థానికేతరులను ఉంచారని, అలాంటి వారిని బయటకు పంపిద్దామని అధికారులు ప్రయత్నిస్తే, లక్ష్మారెడ్డి మాత్రం అధికారులు వస్తే పెట్రోల్ పోసుకొని ఆంటీ పెట్టుకోవాలని బాధితులకు సలహా ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. పేదల పక్షాన ఉండి పోరాడాల్సిన మాజీ మంత్రి అ క్రమార్కులకు అండగా ఉండ డం ఏమిటని ప్రశ్నించారు. పదేళ్లు పదవీ కాలంలో జడ్చర్లకు నీవు చేసిన అభివృద్ధి ఏమిట ని నిలదీశారు. కట్టిన డబుల్ రూం లు పేదలకు ఎందుకు పంపిణి చేయలేదో చెప్పాలని అన్నారు. లబ్దిదారుల ఎంపికలో మీ కార్యకర్తలు, నాయకులు చేతివాటం ప్రదర్శించడం వల్లనే, అలాంటి వారిని నీవు నీవరించలేక, నా ణ్యత లేను ఇండ్లు పంపిణి చేస్తే లబ్ధిదారులు ఎదురు తిరిగే అవకాశం ఉన్నందున మీరు వెనక్కి తగ్గారని కొందరు చెబుతుంటే సిగ్గేస్తుందని తెలిపారు.

●అనర్హులను ఉండనివ్వం జడ్చర్లని యోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో అనర్హులను ఎట్టి పరిస్థితుల్లో నూ ఉండనివ్వమని, అదే సమయంలో అర్హులైన వారెవ రికీ అన్యాయం జరగనివ్వ మ ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లను కూ డా అమ్ముకున్నారని, అయి తే తాము మాత్రం ప్రతి ఇల్లు కూ డ అర్హులకే దక్కేలా చూస్తా మ ని పేర్కొన్నారు. ముడా నిధులపై.. మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మూ డ నిధులను మహబూబ్ నగర్ కి మళ్లించ లేదని, దానికి కోసం తాను సంతకం పెట్టలే ద ని పదేపదే చెప్తున్నారు. నేను చూపింది ఒక్క 15 వ పేజీనే. అది కూడ ఆయన సంతకం పెట్టిన పేజీనే, కానీ 14వ పేజీని ప్రజలకు చూపిస్తే నిన్ను ప్రజలు జడ్చర్లకు కూడ రానివ్వరు. గు ర్తుంచుకో అంటూ ఘాటీగా విమర్శించారు. మూడ నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజ మని పునరుద్ఘాటించారు. ల క్ష్మారెడ్డి పెట్టిన సంతకాన్ని ఆధా రాలతో చూపిస్తున్నానని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ఇళ్లలో జడ్చర్లకు సంబంధం లే ని ఇతర ప్రాంతాల వ్యక్తులకు కేటాయించి, ఇప్పుడు వారిని తాను వారిని బయటికి వెళ్ళ మని చెప్తే పెట్రోల్ పోసుకోమం టూ లక్ష్మారెడ్డి అనర్హులను రె చ్చగొడుతున్నారని ఆరోపించా రు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవినీతి జరగకుం డా నిజమైన లబ్ధిదారులకే కేటాయిస్తామని తెలిపారు. లక్ష్మారెడ్డి తన కుటుంబంలో త న తల్లి, అన్న గురించి విమ ర్శలు చేశారని, అయితే తాను మాత్రం ఏరోజు లక్ష్మారెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని చెప్పారు. ఇప్పుడు కూడా వయసులో తన కన్నపెద్ద వా రని తాను లక్ష్మారెడ్డిని గౌరవిస్తు న్నానని అనిరుధ్ రెడ్డి వెల్లడిం చారు. "ఇన్ని సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయంలో పనిచేశా వు, జడ్చర్ల నియోజకవర్గంలో వంద పడక ఆసుపత్రిని నాలా లో కట్టించావు, పైగా నీవు అం దులో వైద్య సిబ్బంది లేదని అంటున్నావు, మరి ఆసుప త్రిని ప్రారంభించే ముందు అం దులో వైద్య సిబ్బంది కొరత ఉందని నీకు గుర్తు లేదా' అని లక్ష్మారెడ్డిని సూటిగా ప్రశ్నించారు.అందుకే లక్ష్మారెడ్డికి తాను అసమర్థ మాజీ ఎమ్మెల్యేగా బి రుదు ఇచ్చానని చెప్పారు. అం తేకాదు విద్యుత్ శాఖ మంత్రిగా, వైద్య శాఖ మంత్రిగా పనిచేసి జడ్చర్ల నియోజకవర్గాన్ని ఏంఅభివృద్ధి చేశారని ఎమ్మెల్యే వ్యాఖ్యానిం చారు. "కనీసం జడ్చర్ల నియోజకవర్గానికి ఒక్క సబ్ స్టేషన్ అయినా మంజూ రు చేయించావా, వైద్య మంత్రి గా ఉండి వంద పడకల ఆసు పత్రిలో సరైన సౌకర్యాలను క ల్పించలేకపోయిన నీవు నా గు రించి మాట్లాడుతున్నావని" విమర్శించారు. తాను చెప్పానం టే అది పూర్తి చేసే వరకు నిద్ర పోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి పేద కూతురి వివాహం ఆర్థిక ఇబ్బందు ల వలన ఆగిపోకూడదనే దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకా లను ప్రవేశపెట్టార న్నారు. ఈ పథకాల ద్వారా ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందుతున్నార ని చెప్పారు. ఇక్కడ లబ్ధిదారు లకు పంపిణీ చేసిన చెక్కులు వారి కుటుంబాలకు ఒక మద్దతుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే, రేషన్‌కార్డులు పేద కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయని తెలిపారు. ఎవరూ ఆకలితో ఉండకూడ ద న్న సంకల్పంతో ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తూ కొ త్త రేషన్ కార్డులను జారీ చే స్తోందనీ ఎమ్మెల్యే వివరించా రు. అర్హులెవరికీ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికీ కార్డు లు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాల ను చేరవేయడం, ప్రతి పేద కు టుంబానికి అండగా నిలవడం %-% అదే మా లక్ష్యంమని ప్రస్తా వించారు. మీ అందరి ఆశీస్సు లు, సహకారం ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాను" అని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం సుఖంగా జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జడ్చ ర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకు లు,అధికారులు పాల్గొన్నారు.

## నూతనంగా గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**కోయిలకొండమేజర్‌న్యూస్:** మండలకేంద్రమైన కోయిలకొండలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ప్రారంభించారు. పాఠకులకు గ్రంథాల బుక్కులు అందుబాటులో ఉన్నాయి ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయచైర్మన్ నరసింహారెడ్డి, తాసిల్దార్ రాజ గణేష్, ఎంపీడీవో కాలప్ప, మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, పి శేఖర్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, జగన్ గౌడ్ విక్రమ్ తేజ్ గౌడ్, గద్దె గూడెం నవీన్, రామస్వామి, అఖిల్ నాయక్, నాగరాజు, రవి నాయక్, గౌస్ , తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757